
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శుక్రవారం 30, జనవరి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10



# రెండో రోజు నామినేషన్ల జోరు

- మొత్తం 52 నామినేషన్లు దాఖలు
- కాంగ్రెస్ 17, బీఆర్ఎస్ 18, బీజేపీ 13
సీపీఐ 2, ఇండిపెండెంట్లు 2






# పుర పోరు.. నామినేషన్ల జోరు..

- జనవరి 29 నాటికి - 18 వార్డుల్లో 41 నామినేషన్లు నమోదు
- ఒక్కరోజే 38 నామినేషన్లు నమోదు తీవ్రంగా మారనున్న రాజకీయ పార్టీల మధ్య ఎన్నికల పోటీ

పరిగి, జనవరి 29 (ప్రజాజ్యోతి):పరిగి మున్సిపాలిటీలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ప్రక్రియ ఉత్సాహంగా కొనసాగుతోంది. నామినేషన్ల స్వీకరణకు నిర్ణయించిన జనవరి 28 నుంచి 30 వరకు గడువులో భాగంగా, జనవరి 29 నాటికి మొత్తం 41 నామినేషన్లు దాఖలైనట్లు మున్సిపల్ అధికారులు వెల్లడించారు.పరిగి మున్సిపాలిటీలో మొత్తం 18 వార్డులు ఉండగా, ఈ వార్డుల్లో వివిధ రాజకీయ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. జనవరి 29 ఒక్కరోజే 38 నామినేషన్లు నమోదు కావడం విశేషం. దీనిలో పార్టీల వారిగా బీజేపీ 8, కాంగ్రెస్ 13, బిఆర్ఎస్ 18, స్వతంత్ర అభ్యర్థులుగా 4 నామినేషన్లు వేశారు. దీంతో ఎన్నికల వివరాలు 11లో..

ఎల్లంపేట్ లో దేఖ్ లెంగే అంటున్న
# బిఆర్ఎస్



- కౌన్సిలర్ అభ్యర్థుల తరపున జోరుగా ప్రచారం చేస్తున్న మల్లారెడ్డి
- కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు
- కెసిఆర్ హయాంలోని ప్రజలు సంతోషంగా ఉన్నారన్న మల్లారెడ్డి

వివరాలు2లో..



## క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం

- గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి
- క్రీడలను ప్రోత్సహించేందుకు 50 వేల నగదు, 50 వేల విలువగల స్పోర్ట్స్ మెటీరియల్ అందజేత

గ్రామీణ ప్రాంతాలలో క్రీడాకారుల నైపుణ్యాలను వెలికితీసేందుకే
# చీఫ్ మినిస్టర్ కప్ క్రీడలు



- క్రీడలు శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి
-- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- శంషాబాద్ లో చీఫ్ మినిస్టర్ 2025 క్రీడలు
- ప్రారంభించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, జనవరి 29 (ప్రజాజ్యోతి) గ్రామీణ ప్రాంతాలలో క్రీడాకారుల నైపుణ్యాలను వెలికితీసేందుకే చీఫ్ మినిస్టర్ కప్ క్రీడలు నిర్వహించడం జరిగిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.గ్రామీణ స్థాయి నుండి ప్రపంచ స్థాయి వరకు క్రీడలలో ఛాంపియన్ల తయారీ అనే నినాదంతో రెండో ఎడిషన్ సీఎం కప్ క్రీడా పోటీలు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల స్థాయి పోటీలకు చైర్మెన్,శంషాబాద్ మండలం ఎండీఓ మున్నీ ఆధ్వర్యంలో శంషాబాద్ లోని ఇన్ ఫ్రంట్ జీసస్ స్కూల్లో ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో వాలీబాల్, కబడ్డీ పోటీలు ఆడి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా మానసిక ఉల్లాసానికి, క్రమశిక్షణకు ఎంతో తోడ్పడతాయని పేర్కొన్నారు. తెలంగాణను క్రీడల హబ్ మరియు 2036 వివరాల4లో..



## ప్రజలకోసం పనిచేసే వాళ్ళకి
# ఓటెయ్యండి

- నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న ఈటల

మేడ్చల్, జనవరి 29 (ప్రజాజ్యోతి) డబ్బులు, ప్రలోబాలు, మద్యం ఉన్నపటికీ కూడా మానవాడేవడో పనిచేసే వాడెవడో గుర్తించి ప్రజలు కౌన్సిలర్ అభ్యర్థులుగా గెలిపించుకోవాలని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. గురువారం ఎల్లంపేట్ మున్సిపాలిటీలో నిర్వహించిన వివరాల3లో..

# కమ్యూనిటీ హాల్‌లో బస్తీ వాసులతో సమావేశం బానుక నర్మద మల్లికార్జున్



**బోయిన్‌పల్లి, జనవరి 29 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వార్డు--4, పికెట్ ఫిషర్‌పుర ఎరుకల బస్తీలో బస్తీ బాట కార్యక్రమాన్ని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ గారు నిర్వహించారు. ఈ సందర్భంగా బస్తీ వాసులు తమ ప్రాంతంలో నెలకొన్న డ్రైనేజ్, రోడ్డు తదితర మౌలిక సదుపాయాల సమస్యలను నేరుగా చూపిస్తూ వివరించారు. అనంతరం బస్తీ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న బానుక నర్మద మాట్లాడుతూ, బస్తీలోని ముఖ్య సమస్యలైన డ్రైనేజ్, రోడ్డు అభివృద్ధి, వీధి దీపాల మరమ్మతులు, త్రాగునీటి సరఫరా వంటి అంశాలపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో స్థానిక పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సహకారంతో బస్తీలో ఎటువంటి సమస్యలు లేకుండా పూర్తి స్థాయిలో అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. బస్తీ వాసులు ప్రస్తావించిన సమస్యలను ఎంపీ తో పాటు డిఫెన్స్ అధికారులతో చర్చించి త్వరలోనే పరిష్కారం చూపిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కన్వీనర్ విజయానంద్ , వార్డు అధ్యక్షులు సచిన్ , బీజేపీ ట్రెజరర్ నాగభూషణం రెడ్డి గారు, బీజేపీ మాజీ వార్డు అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే ఎరుకల సంఘం అధ్యక్షులు శశికపూర్‌తో పాటు కిరణ్ కుమార్, అంజయ్య, మహేష్, శ్రీకాంత్, వెంకటేశ్వర రావు తదితర బస్తీ వాసులు పాల్గొని తమ సమస్యలను తెలియజేశారు.



# సొంత నియోజకవర్గంలో ఎమ్మెల్యేకు లేని బందోబస్తు

## - 4లక్షలకు పైగా ఓటర్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే
## - ఉన్నత పదవులు చేపట్టిన ఎమ్మెల్యేకు లేని పోలీసు బందోబస్తు

**మేడ్చల్, జనవరి 29 (ప్రజాజ్యోతి):** సొంత నియోజకవర్గంలో మేడ్చల్ జిల్లా లోని ఓ ఎమ్మెల్యేకు పోలీసు బందోబస్తు కరువైందా అంటే అవుననే చెప్పాలి. ఎంపీ, మినిస్టర్, ప్రస్తుతం ఎమ్మెల్యేగా మేడ్చల్ జిల్లాలోని నాలుగు లక్షలకు పైగా ఓటర్లు ఉన్న నియోజకవర్గానికి బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న శాసనసభ్యుడికి తన సొంత నియోజకవర్గంనే పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో ఆ ఎమ్మెల్యేకు ప్రోటోకాల్ ప్రకారం బందోబస్తు ఇవ్వడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎంపీ, రాష్ట మంత్రి అలాగే ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న ఆయనకు సొంత నియోజకవర్గంలో పోలీసు అధికారులు పూర్తిస్థాయిలో ఎందుకు బందోబస్తు ఇవ్వడం లేదని పలువురు స్థానికులు చర్చించుకుంటున్నారు. ఏ పార్టీ ఎమ్మెల్యే అయినప్పటికీ తన సొంత నియోజకవర్గంలో ప్రోటోకాల్ ప్రకారం పోలీసు బందోబస్తు ఇవ్వాల్సి ఉండగా కొందరు పోలీస్ అధికారులు ఎమ్మెల్యేకు పోలీసు బందోబస్తు ఇవ్వకపోవడంపై ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు. ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో ప్రభుత్వం ఇచ్చిన సెక్యూరిటీతోనే జనసంద్రం ఉన్న కార్యక్రమాలకు సైతం సదరు ఎమ్మెల్యే హాజరవుతున్నారు. తన నియోజకవర్గంలో జరిగే కార్యక్రమాలకు తాను హాజరవుతున్నట్లు సదరు పోలీస్ స్టేషన్లలో సమాచారం అయితే తన సిబ్బంది ఇవ్వట్లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# ఎల్లంపేట్ లో దేఖ్ లెంగే అంటున్న బిఆర్ఎస్



## -కౌన్సిలర్ అభ్యర్థుల తరపున జోరుగా ప్రచారం చేస్తున్న మల్లారెడ్డి
## -కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు
## -కెసిఆర్ హయాంలోని ప్రజలు సంతోషంగా ఉన్నారన్న మల్లారెడ్డి

**మేడ్చల్, జనవరి 29 (ప్రజాజ్యోతి):** ఎల్లంపేట మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో జోష్ పెంచింది. కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతుగా మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి నీలా చందర్ నాయక్, 6వ వార్డు అభ్యర్థి కూరాకుల సుగుణమ్మ రమేష్ లకు మద్దతుగా ఎమ్మెల్యే మల్లారెడ్డి గురువారం ప్రచారం చేశారు. అనంతరం ఆయా వార్డులలో నిర్వహించిన కార్నర్ మీటింగ్లో ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ.. దమ్మున్నోళ్ళు ప్రజల్లో గెలవాలని, కాంగ్రెస్ పార్టీకి స్థానిక మున్సిపల్ ఎన్నికల్లో డిపాజిట్లు కూడా దక్కవని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల నుండి నీళ్లు, కరెంటు సరిగ్గా అందక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలోనే తెలంగాణ ప్రజలు సంతోషంగా ఉన్నారని, రైతులకు నీళ్లు, 24 గంటల కరెంటు శాస్త్ర స్థాయిలో అందయని చెప్పారు. నిత్యం ప్రజల్లో ఉంటూ పనిచేసే తమ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రజలు కౌన్సిలర్లు గా ఎన్నుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ ప్రజలు ధనికుల నుండి పేదలుగా మారారని అన్నరు.

**కౌన్సిలర్ అభ్యర్థుల తరపున జోరుగా ప్రచారం**

మున్సిపాలిటీ ఎన్నికల్లో తమ అభ్యర్థుల గెలుపు కోసం ఎమ్మెల్యే మల్లారెడ్డి తనదైన శైలిలో ప్రజల్లోకి వెళ్తున్నారు. విస్తృతస్థాయిలో అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహిస్తూ బిఆర్ఎస్ పార్టీ తరపున ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులను కౌన్సిలర్లుగా గెలిపించాలని ప్రజలను ఎమ్మెల్యే అభ్యర్థిస్తున్నారు. అంతేకాకుండా వీలు దొరికినప్పుడల్లా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు ఎల్లంపేట మున్సిపాలిటీకి చెందిన కీలక నాయకులను తిరిగి టిఆర్ఎస్ పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించారు.



# గడ్డపోతారం మున్సిపాలిటీ



**కుత్బుల్లాపూర్ జనవరి 29(ప్రజా జ్యోతి)** గడ్డపోతారం మునిసిపల్ పరిధిలోని ఖాజీపల్లి గ్రామంలో తెల్లవారుజామున 3:00 గంటల సమయంలో రెవెన్యూ ఫారెస్ట్ ఆఫీసర్స్ ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా పోలీసుల బలగాలతో కలిసి నిరుపేదల ఇళ్లను కూల్చరని స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇచ్చిన సమాచారంతో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మరియు జిన్నారం ఎక్స్ జెడ్పీటీసీ శ్రీ కొలన్ బాల్ రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి రెవెన్యూ ఫారెస్ట్ ఆఫీసర్స్ తో మాట్లాడి వెంటనే కూల్చాడాలని ఆపి ప్రజలకు న్యాయం జరిగే విధంగా పనిచెయ్యాలని చెప్పడం జరిగిందిలిఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు గద్దె నర్సింహా, ఆకుల నవీన్, ముఖ్య నాయకులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్ట సీఐ వెంకటేశం ని మర్యాదపూర్వకంగా కలిసిన జనంపల్లి పురేందర్ రెడ్డి



**కూకట్ పల్లి, జనవరి 29 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజక వర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోగల రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి జగద్గిరిగుట్ట పోలీస్ ఇన్స్పెక్టర్ బి వెంకటేశం ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, స్వీట్లు అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం సిఐ వెంకటేశం మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో ప్రజలకు ఎల్లప్పుడూ అందు బాటులో ఉండి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. అధ్యక్షులు జె పురేందర్ రెడ్డి మాట్లాడుతూ పోలీసు అధికారులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవ కుండా ఎల్లప్పుడూ ప్రజలకు సహకరిస్తూ కృషి చేస్తారని అధికారులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జీ నర్సింగ్ రావు, ఎస్ శ్రీధర్ రావు, జి ప్రసాద్, గణేష్ రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక పుట్టినరోజు వేడుకలు



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** చైతన్యపురి డివిజన్ లోని ద్వారకాపురం, న్యూ దిల్సుఖ్నగర్ సీనియర్ సిటిజెన్స్ మీటింగ్లో చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సీనియర్ సిటిజెన్స్ సభ్యులకు ఎన్నో సంవత్సరాలనుండి సేవలందిస్తున్నానని, ఇకపై కూడా కుటుంబస భ్యుడిలా ఎల్లపుడు ఏ అవసరం వచ్చినా తోడు ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న సభ్యులను సన్మాంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ అధ్యక్షులు ప్రసాద్ ,రాఘవరెడ్డి రంగాచారీ సాయిబాబా ,కేఎస్ శాస్త్రి ,సుబ్బారావు గమదన్ మోహన్ మరియు నాయకులు జలంధర్, పులి కిరణ్, నరేష్,శ్రీధర్, నవీన్, సింహాద్రి, చింటు తదితరులు పాల్గొన్నారు

## లబ్ధిదారులకు చికిత్స నిమిత్తం ఎల్ఓసి పత్రాన్ని అందించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, జనవరి 29 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్ అంబేద్కర్ నగర్ కి చెందిన కర్క సాయి ప్రసాద్ చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 1,10,000/- రూపాయల ఎల్ఓసి పత్రాన్ని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ గురువారం కూకట్ పల్లి లోని ఎమ్మెల్యే కార్యాలయంలో లబ్దిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నపారి చంద్రశేఖర్, జెల్ల రాము, అడివయ్య తదితరులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డి ప్రోత్సాలంతోనే సేవచేందుకు ముందుకొచ్చా

### -బానోత్ శ్రీనివాస్ నాయక్



**మేడ్చల్, జనవరి 29 (ప్రజాజ్యోతి):** ఎల్లంపేట్ మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా రెండవ రోజు 9వ వార్డు నుండి బానోత్ శ్రీనివాస్ నాయక్ బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. గురువారం డబిల్ పూర్ భారత్ బైబిల్ కాలేజీలోని నామినేషన్ కేంద్రంలో 9వ వార్డు సోమారం నుండి బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా బానోత్ శ్రీనివాస్ నాయక్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మల్లారెడ్డి సహకారంతోనే తాను ప్రజా సేవ చేసేందుకు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసి ప్రజల్లోకి వస్తున్నట్లు చెప్పారు. 9వ వార్డు ప్రజలు తనను గెలిపించి ఆశీర్వదించాల్సిందిగా కోరారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి సహకారంతో పాండు అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని, ప్రజల కోసం పనిచేసే తనను బిఆర్ఎస్ పార్టీ తరుపున కౌన్సిలర్ గా గెలిపించాలని శ్రీనివాస్ నాయక్ ఓటర్లను అభ్యర్థించారు.

## ఘనంగా స్వర్గీయ మన్నె సుబ్రహ్మణ్యం జయంతి వేడుకలు



**కుషాయిగూడ, జనవరి 29 : (ప్రజాజ్యోతి)** ప్రముఖ పారిశ్రామికవేత్త స్వర్గీయ మన్నె సుబ్రహ్మణ్యం 57వ జయంతి వేడుకలు గురువారం కుషాయిగూడ పారిశ్రామిక ప్రాంతంలోని క్యాంటీన్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీ నందమూరి తారక రామారావు బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో యువత స్వచ్ఛందంగా రక్తదానం చేసి సేవాభావాన్ని చాటుకున్నారు. అనంతరం సామూహిక అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, టిటిడి బోర్డు సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి, చర్లపల్లి ఐలా చైర్మన్ డీఎస్ రెడ్డి, సీఐఏ చైర్మన్ గోవింద్ రెడ్డి, మాజీ చైర్మన్ రోషి రెడ్డితో పాటు మన్నె సుబ్రహ్మణ్యం మిత్ర మండలి సభ్యులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

# నవ కంటోన్మెంట్ నిర్మాణ బాటలో గుర్తించిన సమస్యలకు పరిష్కారానికి కృషి

### - బస్తీ వాసుల మంచినీటి సమస్యను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్





**బోయిన్‌పల్లి, జనవరి 29 (ప్రజా జ్యోతి):** నియోజకవర్గ పరిధిలోని వార్డు--2 రసూల్‌పూర్ కట్ట మైసమ్మ దేవాలయం ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు మంచినీటి ఎద్దడితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం నవ కంటోన్మెంట్ నిర్మాణ బాట కార్యక్రమంలో భాగంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ చేపట్టిన బస్తీ పర్యటనలో ఆయన దృష్టికి వచ్చింది. ఈ సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే శ్రీగణేష్ రాష్ట్ర ప్రభుత్వ నిధులతో గురువారం నూతన పవర్ బోర్‌వెల్‌ను ఏర్పాటు చేయించారు. దీంతో దీర్ఘకాలంగా మంచినీటి సమస్యతో బాధపడుతున్న స్థానికులకు ఉపశమనం లభించింది. తమ సమస్యను గుర్తించి తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు ఆ ప్రాంత వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారాన్ని తన బాధ్యతగా భావిస్తానని, నవ కంటోన్మెంట్ నిర్మాణమే మనందరి ధ్యేయంగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ చీఫ్ ఇంజనీర్ ఉమాశంకర్, రసూల్‌పూర్ ఏరియా ఇంజనీర్ కేకే రెడ్డి, వార్డు--2 కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు బస్తీ వాసులు పాల్గొన్నారు.

# ప్రజలకోసం పనిచేసే వాళ్ళకి ఓటెయ్యండి

### -నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న ఈటల



**మేడ్చల్, జనవరి 29 (ప్రజాజ్యోతి)** డబ్బులు, ప్రలోబాలు, మద్యం ఉన్నపటికీ కూడా మానవాడేవడో పనిచేసే వాడెవడో గుర్తించి ప్రజలు కౌన్సిలర్ అభ్యర్థులుగా గెలిపించుకోవాలని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. గురువారం ఎల్లంపేట్ మున్సిపాలిటీలో నిర్వహిం చిన నామినేషన్ ర్యాలీలో ఎంపీ ఈటల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తులను, ప్రజాసేవ చేసేందుకు రాజకీయాల్లో ఉన్న నాయకులను కౌన్సిలర్లుగా గెలిపించుకోవాలని ప్రజలను అభ్యర్థించారు. బిజెపి పార్టీ దేశంలో ఉన్న చేపడుతున్న అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రజలు బిజెపి పార్టీ తరఫున మున్సిపల్ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులను కౌన్సిలర్లుగా గెలిపించాలని కోరారు. అనంతరం బిజెపి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల తరఫున నామినేషన్ దాఖలు చేసేందుకు భరత్ బైబిల్ కాలేజీలోని నామినేషన్ కేంద్రానికి అభ్యర్థుల తరఫున మద్దతుగా వచ్చారు. 10వ వార్డు గౌరయ్య గారి సుప్రియ శ్రీనివాస్ గౌడ్, 16 దొంగల జగదీశ్వర్ రెడ్డి, 17 ప్రవీణ్ ముదిరాజ్, 21 ఉషిగారి గిరిబాబు లు ఎజూ ఈటల రాజేందర్ తో కలిసి రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు జగన్ గౌడ్, గుండ్ల పోచంపల్లి కౌన్సిలర్ మల్లికార్జున్, శ్రీ రంగవరం గ్రామ బీజేపీ పార్టీ అధ్యక్షుడు భూపాల్, బిజెపి నాయకులు వెంకట్ ముదిరాజ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.




# 4 లేబర్ కోడ్ లు రద్దు అయ్యే వరకు పోరాడండి

### -సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకల జంగయ్య
### -కార్మిక సమ్మెకు సిపిఐ సంపూర్ణ మద్దతు



**రాజేంద్రనగర్, జనవరి 29 (ప్రజా జ్యోతి)** నాలుగు లేబర్ కోడ్ లు రద్దయ్యే వరకు కార్మిక వర్గం తెగించి పోరాటం నిర్వహించాలని, ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెకు సిపిఐ మద్దతు ఇస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి జాతీయ సమితి సభ్యుడు పాలమాకుల జంగయ్య తెలిపారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పట్టణంలోని కార్యాలయంలో ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మె కరపత్రాలను ఆయన కార్మిక నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా కార్మిక వర్గం పోరాడే సాధించుకున్న చట్టాలను నేటి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి వాటిని నిర్వీర్యం చేయడం దుర్మార్గమని ఆయన విమర్శించారు. వ్యవసాయ నల్ల చట్టాలను విద్యుత్తు చట్టాలను తక్షణమే ఉపసంహరించాలని ఆయన డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని జి రాంజీ పేరుతో మార్చి ఆ పథకాన్ని నీరు కార్చాలని చూడడం బాధాకరమని ఆయన మండిపడ్డారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు అమలుకోవడం లేదని పనిగంటలు సక్రమంగా అమలు చేయకుండా కార్మికులను ఉద్యోగులను వేధిస్తున్న పరిశ్రమ యాజమాన్యాల పైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 1న తుక్కుగూడ లో జరిగే కార్మిక సదస్సును విజయవంతం చేయాలని ఆయన కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రామస్వామి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బాతరాజు నరసింహ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి చందు యాదవ్, మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సక్రు నాయక్, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మున్సిపల్ సంఘం నాయకుడు మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాలలో క్రీడాకారుల నైపుణ్యాలను వెలికితీసేందుకే చీఫ్ మినిస్టర్ కప్ క్రీడలు

**- క్రీడలు శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి**

**-- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**- శంషాబాద్ లో చీఫ్ మినిస్టర్ 2025 క్రీడలు**

**- ప్రారంభించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**





**రాజేంద్రనగర్, జనవరి 29 (ప్రజా జ్యోతి)** గ్రామీణ ప్రాంతాలలో క్రీడాకారుల నైపుణ్యాలను వెలికితీసేందుకే చీఫ్ మినిస్టర్ కప్ క్రీడలు నిర్వహించడం జరిగిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. గ్రామీణ స్థాయి నుండి ప్రపంచ స్థాయి వరకు క్రీడలలో ఛాంపియన్ల తయారీ అనే నినాదం తో రెండో ఎడిషన్ సీఎం కప్ క్రీడా పోటీలు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల స్థాయి పోటీలకు చైర్మెన్, శంషాబాద్ మండలం ఎండీఓ మున్నీ ఆధ్వర్యంలో శంషాబాద్ లోని ఇన్ ఫ్రంట్ జీసస్ స్కూల్లో ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో వాలీబాల్, కబడ్డీ పోటీలు ఆడి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా మానసిక ఉల్లాసానికి, క్రమశిక్షణకు ఎంతో తోడ్పడతాయని పేర్కొన్నారు. తెలంగాణను క్రీడల హబ్ మరియు 2036 ఒలంపిక్స్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన క్రీడ విజన్ లో భాగంగా పోటీలు నిర్వహిస్తున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో క్రీడాకారుల నైపుణ్యాలను వెలికితీసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నారని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో మహిళా క్రీడాకారులను, దివ్యంగా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఈ వేదిక ఎంతో ఉపయోగ పడుతోందని పేర్కొన్నారు. మండల స్థాయి నుంచి గెలుపొందిన జట్లు తదుపరి నియోజక స్థాయి, జిల్లా స్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహించాల్సి ఉన్నందున, ప్రతి క్రీడాకారుడు అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడానికి సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సూచించారు. ఈ పోటీలలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులకు వేర్వేరుగా పలు క్రీడాంశాల్లో పోటీలు జరగనున్నాయి. ముఖ్యంగా మన గ్రామీణ క్రీడలైన కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ వంటి విభాగాల్లో జట్లు తలపడనున్నాయి. ఇప్పటికే క్లస్టర్ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను , ఎంపికైన జట్లు మాత్రమే ఈ మండల స్థాయి పోటీల్లో పాల్గొంటారను అధికారులు స్పష్టం చేశారు. ఇన్ఫాంట్ జీసస్ పాఠశాల మైదానంలో క్రీడాకారుల కోసం అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేసినట్లు, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మైదానాన్ని సిద్ధం చేయడంతో పాటు, అవసరమైన మౌలిక వసతులను శంషాబాద్ మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్, స్థానిక పాఠశాల ప్రిన్సిపల్ అమల్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ పుష్పలత తిరుపతయ్యా, నిర్మల, ఆనంద్ రెడ్డి, పర్యవేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాలమాకుల సర్పంచ్ కోటేశ్వర గౌడ్, శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సుష్మా రెడ్డి, మాజీ వైస్ చైర్మెన్ బండి గోపాల్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ దూడల వెంకటేష్ గౌడ్, నాయకులు శ్రీనివాస్ గౌడ్, జహంగీర్ ఖాన్, సంజయ్ యాదవ్, ఆయిల్ కుమార్, మహేందర్ రెడ్డి, దవనాకర్ గౌడ్, సంతోష్ గౌడ్, శంషాబాద్ ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, ఎంపిఓ రమేష్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సిట్ నోటీసులు ఇవ్వడం కేసీఆర్ పై కక్షసాధింపు చర్యలే

**- బిఆర్ఎస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ చూడలేక ప్రభుత్వం వేధింపులు**

**- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్**



**రాజేంద్రనగర్, జనవరి 29 (ప్రజా జ్యోతి)** సిట్ నోటీసులు ఇవ్వడం కేసీఆర్ పై కక్ష సాధింపు చర్యలే అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్ అన్నారు.
గురువారం బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కు ఫోన్ టాపింగ్ కేసు అంటూ సీట్ నోటీసు ఇవ్వడంపై బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా మాట్లాడుతూబిఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో రోజు రోజుకీ పెరుగుతున్న ఆదరణను తట్టుకోలేకనే కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజల్లో మరింత బలపడుతుండటం కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జీర్ణించుకోవడం లేదన్నారు. అందుకే కేసీఆర్ ని, ఆయన కుటుంబ సభ్యులను సిట్ విచారణ పేరుతో రాజకీయంగా వేధిస్తున్నారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో రాజకీయ నాయకులకు ఎలాంటి సంబంధం ఉండదని, పార్లమెంట్ సాక్షిగా దేశ మాజీ ప్రధాని దివంగత డా. మన్మోహన్ సింగ్ స్పష్టంగా చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. అయినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం సిట్‌ను పూర్తిగా రాజకీయ ప్రయోజనాల కోసమే ఉపయోగిస్తోందని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌పై ఎటువంటి ఫిర్యాదు లేకుండా, ఆధారాలు లేకుండా నోటీసులు జారీ చేయడం రాజకీయ వేధింపులకే నిదర్శనం అన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని స్పష్టం చేశారు. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అన్ని స్థానాలు కైవసం చేసుకుంటుందనే భయంతోనే, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడం దుర్మార్గమైన చర్య అని తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో జరుగుతున్న అవినీతి, కుంభకోణాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ సిట్ విచారణ అనే డ్రామా ఆడుతున్నారని అన్నారు. ప్రజలు ఈ రాజకీయ నాటకాలను గమనిస్తున్నారని, తగిన సమయంలో సరైన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

# ఎస్‌జీటియూ క్యాలెండరు, డైరీ ఆవిష్కరణ

**తలకొండపల్లి జనవరి29 (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో జి. వో నంబర్ 25ను వెంటనే రద్దు చేయాలని ఎస్‌జీటియూ రాష్ట్ర సహ ప్రదాన కార్యదర్శి పండుగ అంజయ్య అన్నారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లిలో గురువారం జరిగిన పాఠశాల కాంప్లెక్స్ భవనంలో జరిగిన సమావేశంలో ఎస్‌జీటియూ క్యాలెండర్, డైరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్‌జీటియూ రాష్ట్ర సహ ప్రధాన కార్యదర్శి పండుగ అంజయ్య మాట్లాడుతూ...జీవో నెంబర్ 25 ప్రకారం ఉపాధ్యాయుల సర్దుబాటు చేసి గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలల మూసివేసే పరిస్థితి వస్తుందని వారు ప్రభుత్వానికి సూచించారు. జీవో నెంబర్ 25ను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉంటేనే నాణ్యమైన విద్యతో ప్రమాణాలు విద్యార్థులకు అందుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పడకల్ ప్రధానోపాధ్యాయులు రామదాసు, ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు పాండు, ఎస్‌జీటియూ జిల్లా నాయకులు కబీర్, కవిత, హరీష్ రెడ్డి, మల్లేష్, లావణ్య, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# రేడియల్ రింగ్ రోడ్ తో తీవ్రంగా నష్టపోతున్నాం న్యాయం చేయండి

**- కొత్వాల్ గూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, లింగం యాదవ్**

**రేడియల్ రింగ్ రోడ్డు నిలిపివేయాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు వినతిపత్రం అందించిన కొత్వాల్ గూడ గ్రామస్థులు**



**రాజేంద్రనగర్, జనవరి 29 (ప్రజా జ్యోతి)** రేడియల్ రింగ్ రోడ్ తో తీవ్రంగా నష్టపోతున్నాం న్యాయం చేయండని కొత్వాల్ గూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, లింగం యాదవ్ కోరారు. శంషాబాద్ ఔటర్ రింగ్ రోడ్ కొత్వాల్ గూడ నుండి కొడంగల్ వరకు తలపెట్టిన రేడియల్ రింగ్ రోడ్డు పనులను నిలిపివేయాలని కోరుతూ గురువారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, లింగం యాదవ్, కొత్వాల్ గూడ గ్రామస్తులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలోనే ఔటర్ రింగ్ రోడ్డు వచ్చి కొత్వాల్ గూడ గ్రామ ప్రజలు రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ఇప్పుడు మరోసారి రేడియల్ రింగ్ రోడ్ పేరుతో భూమిని తీసుకునే ప్రయత్నం చేస్తుందని సర్వే కూడా మొదలు పెట్టిందని అన్నారు. కొత్వాల్ గూడ లో ఉన్న రైతులకు ఎకరాల్లో భూమి ఎవరికి లేదని, కేవలం గుంటల్లో కొనే భూమి ఉందన్నారు. ఆ ఉన్న భూమి కాస్త పోతే వారికి బ్రతకడానికి కష్టం అన్నారు. రేడియాల్ రింగ్ రోడ్డు సర్వే మొదలైనప్పటి నుంచి అన్ని గ్రామాలలో కూడా ప్రజల నుండి, రైతుల నుండి తీవ్రంగా వ్యతిరేకత వస్తుందని ఎక్కడికక్కడ సర్వేను అడ్డుకోవడం కూడా జరుగుతుందన్నారు. దానిని దృష్టిలో ఉంచుకుని ఇప్పటికైనా రైతులను, ప్రజలను రేడియల్ రింగ్ రోడ్ భారీ నుండి కాపాడాలని అన్నారు. రేడియల్ రింగ్ రోడ్డు పనులను పూర్తిగా నిలిపివేయా లన్నారు. దీనికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సానుకూలంగా స్పందించాలని, మీ వినతులను అభ్యంతరాలన్నీటిని అధికారులకు వివరించి న్యాయం చేసేలా చూస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కొత్వాల్ గూడ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పామేన వార్డు అభివృద్ధే లక్ష్యం

**- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ధవల్గారి గోపాల్ రెడ్డి**

**- కాంగ్రెస్ పార్టీ నాయకులతో గ్రామస్తులతో ర్యాలీ నిర్వహించి నామినేషన్ దాఖలు చేసిన గోపాల్ రెడ్డి**



**చేవెళ్ల, జనవరి 29 (ఆంధ్రజ్యోతి):** పామేన మున్సిపల్ వార్డు సమగ్ర అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దవల్‌గారి గోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం పామేన వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున ఆయన భారీ ర్యాలీతో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ. ప్రజలు తనను ఆదరించి ఆశీర్వదిస్తే, మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తానన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా పనిచేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తానని తెలిపారు. భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనడంతో నామినేషన్ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



**బోయినపల్లి, జనవరి 29 (ప్రజాజ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని బోయినపల్లి న్యూ సిటీ కాలనీలో ఈనెల 30 నుంచి ఫిబ్రవరి 4 వరకు నిర్వహించనున్న శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, న్యూ సిటీ కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు తనకు ఆహ్వానం పలికినందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఉత్సవాలు ఘనంగా, భక్తిశ్రద్ధలతో జరిగేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఎంతో ప్రసిద్ధి చెందిన ఈ ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కృపాకటాక్షాలు పొందుతూ ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రతి సంవత్సరం భక్తుల శ్రేయస్సు కోసం బ్రహ్మోత్సవాలను నిరంతరంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యుల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నారాయణతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సర్వమత సమైక్యతకు నిదర్శనంగా జాహేద్ నామినేషన్

**- అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా**

**- బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎండి జాహేద్**



**చేవెళ్ల జనవరి 28(ప్రజా జ్యోతి):** ఇబ్రహీంపల్లి గ్రామం 11 వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జాహేద్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ పార్టీ సీనియర్ నాయకులతో కలిసి కుల, మత భేదాలకు అతీతంగా గ్రామంలోని హనుమాన్ దేవాలయం, బుర్జు మైసమ్మ దేవాలయం, ఇబ్రహీం పాషా దర్గాలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం దేశ ప్రజాస్వామ్యానికి పునాది వేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గ్రామం నుంచి భారీ ర్యాలీ చేపట్టి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సేవే తన రాజకీయ లక్ష్యమని వార్డు సమగ్ర అభివృద్ధి తన ప్రధాన ఎజెండా అని స్పష్టం చేశారు. వార్డులో ఎవరికి ఏ సమస్య వచ్చినా ముందుంటానన్నారు. ప్రజలు తనను కుటుంబ సభ్యునిగా భావించి అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. ప్రజల నమ్మకాన్ని వృథా చేయనని వార్డులో ప్రతి సమస్యను పరిష్కరించి వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. వార్డు ప్రజలు కారు గుర్తుకే ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఆదరించండి... వార్డు అభివృద్ధికి పాటుపడతా

**- 4వ వార్డు కౌన్సిలర్ గా జాం రవి నామినేషన్**



**శామీర్ పేట్ జనవరి 29,(ప్రజాజ్యోతి)** మూడుచింతలపల్లి మున్సిపాలిటీలోని వార్డు ప్రజలు ఆదరిస్తే 4వ వార్డు అభివృద్ధికి పాటుపడి పని చేసాతనని మూడుచింతలపల్లి మాజీ సర్పంచ్ జాం రవి తెలిపారు. ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడంతో ఈ నెల 30 వరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగుతున్న నేపథ్యం లో ఆసక్తి గల అభ్యర్థులు తమ నామినేషన్లను ఎన్నికల అధికారులకు సమర్పిస్తూ ఉన్నారు. ఈ మేరకు 4వ వార్డు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గా వార్డు ప్రజలు, యువకులతో కలిసి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ, అభివృద్ధిలో పట్టణానికి ఆదర్శంగా 4వ వార్డు ను తీర్చిదిద్దుతానన్నారు. వార్డుల్లో ప్రజలకు త్రాగునీరు, విద్యుత్తు, రోడ్లు, సమస్యలను పరిష్కరిస్తూ అందరికీ అందుబాటులో ఉండి సేవకునిగా పని చేస్తానని హామీ ఇచ్చారు. తమను గెలిపిస్తే వార్డు ప్రజల అభీష్టం మేరకు పారదర్శకత పాలన లక్ష్యంగా ముందుకు సాగుతానని అన్నారు.

## తెలంగాణ తెచ్చిన గొప్ప వ్యక్తి కెసిఆర్ : చిర్ర రవికుమార్ యాదవ్

**- పదేళ్లలో కెసిఆర్ అభివృద్ధి చేసి చూపించారు**

**- కాంగ్రెస్ కి మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి భయంతో వేధింపులు ఇది ముమ్మాటికీ కక్ష సాధింపే**

**- ప్రతీకార రాజకీయాలకు పరాకాష్ట**

**- రేవంత్ సర్కార్ పై పోరాటం ఆగదు**

**- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కి సిట్ నోటీసులపై బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ ఆగ్రహం**



**శేరిలింగంపల్లి, జనవరి 29 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ సర్కార్ పై తీవ్ర స్థాయిలో శేరిలింగంపల్లి యువ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కి సిట్ నోటీసులు ఇవ్వడం ముమ్మాటికీ డైవర్షన్ పాలిటిక్స్ లో భాగమేనని వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైనా చిల్లర డ్రామాలు మానాలని సూచించారు. ప్రజలకిచ్చిన హామీలు,పరిపాలన పై దృష్టి పెడితే మంచిదన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని బొగ్గు కుంభకోణం, ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చలేని తమ అసమర్థతను, వైఫల్యాలను ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ నాయకత్వాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేధిస్తున్నదన్నారు. ఎన్ని నోటీసులు ఇచ్చినా, ఎన్ని అక్రమ కేసులు బనాయించినా ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేసేదాకా ప్రభుత్వాన్ని వదిలి పెట్టేది లేదన్నారు. బీ ఆర్ ఎస్ పార్టీ పోరాటాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఆపేది లేదన్నారు. పోలీసులు ప్రభుత్వం చేతుల్లో కీలుబొమ్మలుగా పనిచేస్తున్నారని మండిపడ్డారు. చావు నోట్లో తలబెట్టి కేసీఆర్ సచ్చుడో, తెలంగాణ వచ్చుడో అనే మొక్కవోని సంకల్పంతో సుదీర్ఘ ఉద్యమం చేసి తెలంగాణను సాధించిన మహానాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. సబ్బండ వర్గాలను కడుపులో పెట్టు కుని, రాష్ట్రాన్ని చంటి బిడ్డలా చూసుకుంటూ సాగునీటి విప్లవం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబంధు, రైతు బీమా, దళితబంధు వంటి పథకాలతో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిన గొప్ప విజనరీ లీడర్ కేసీఆర్ అన్నారు. అలాంటి నాయ కుడికి అడ్డగోలు హామీలు ఇచ్చి, అబద్ధాల పునాదుల మీద అధికారంలోకి వచ్చిన అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం... రాజకీయ కక్షకు పాల్పడుతున్నారని చిర్రా రవీందర్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకు, ఇప్పుడు విచారణల పేరుతో కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడం అత్యంత దుర్మార్గమైన కక్షసాధింపు రాజకీయానికి నిదర్శనం అని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ బెదిరింపులతో తెలంగాణ చరిత్రను చెరిపేయలేదని చిర్రా రవీందర్ యాద వ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ సిగ్గుతో తలవంచుకోవాల న్నారు. పోలీసులు చట్ట ప్రకారం పని చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ చిల్లర రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని, ప్రజా కోర్టులో కాంగ్రెస్ పార్టీకి శిక్ష తప్పదని చిర్రా రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసే స్కాంలు రోజుకొటి బయట కి వస్తున్నాయన్నారు. నోటీసులతో వచ్చేది.. పోయేది ఏమి లేదని చిర్రా రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు.

## ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**-మేడ్చల్ డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్**

**-ఉద్దెమర్రి,కేశ్వాపూర్ నుండీ కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు**



**శామీర్ పేట్, జనవరి 29,(ప్రజాజ్యోతి)** ప్రజా సంక్షేమమమే ప్రభుత్వం లక్ష్యమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. గురువారం మూడుచింతలపల్లి మునిసిపాలిటీ పరిధిలోని కేశ్వాపూర్ గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు తిమ్మాపూర్ గణేష్, మరో 30మంది బీఆర్ఎస్ పార్టీ నుండీ బోడుప్పల్ లోని ఆయన నివాసం లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందని, ఇది చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు లేనిపోని కుంటి సాకు లు చెబుతున్నారని అన్నారు. బీఆర్ఎస్, పార్టీల నాయకులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే బూటకపు ఆరోపణ లు చేస్తున్నారని అన్నారు. ప్రజలకు చెప్పిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీ లను క్రమబద్ధంగా అమలు చేస్తూ వస్తున్నామని వజ్రెష్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలోకి వజ్రెష్ యాదవ్ కాంగ్రెస్ కండువా కప్పి స్వాగతం పలికారు.

**ఉద్దెమర్రి నుండీ కాంగ్రెస్ లోకి చేరికలు**

మూడుచింతలపల్లి మున్సిపాలిటీలోనీ ఉద్దెమర్రి 21వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు రాజీగళ్ళ లతా భూపాల్ అనుచరులు సుమారు 50మంది మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బోడుప్పల్ మాజీ మేయర్, మూడుచింతలపల్లి మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జి తోటకూర అజేయ్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, మున్సిపాలిటీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ర్యాకల శ్రీకాంత్ గౌడ్, నేమూరి విష్ణువర్ధన్ గౌడ్, నల్ల ప్రభాకర్ రెడ్డి, పెద్దిరెడ్డి వెంకట్ రెడ్డి తునికి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం

**-మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**

**శామీర్ పేట్, జనవరి 29,(ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమయ్యిందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ అన్నారు. అలియాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ తరపున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే, అలియాబాద్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ విస్మరించి ప్రజలను మోసం చేసిందని ఆయన ఆరోపించారు. ఇందిరమ్మ ఇండ్లు, వృద్ధాప్య పెన్షన్ల పెంపు, రైతు రుణమాఫీ, మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సహాయం వంటి హామీలు అమలుకాక ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని తెలిపారు. మహిళలు తమతో ప్రత్యక్షంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, హామీల అమలుపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అన్నారు. పెన్షన్లు పెంచుతామని చెప్పి పెంచలేదని, కొత్త పెన్షన్లు ఇస్తామని చెప్పి ఆ హామీని కూడా మరిచిపోయారని విమర్శించారు. అలియాబాద్ మున్సిపాలిటీలో తాగునీటి కొరతతో ప్రజలు అల్లాడిపోతున్నారని, విద్యుత్ కోతలతో వ్యాపారాలు, గృహజీవితం దెబ్బతింటున్నాయని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇలాంటి పరిస్థితులు లేవని, అప్పటి పాలనను ప్రజలు గుర్తు చేసుకుంటూ మళ్లీ కేసీఆర్ రావాలని కోరుకుంటున్నారని తెలిపారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రతి వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా పనిచేస్తామని, చైర్మన్ పదవిని బీఆర్ఎస్ కైవసం చేసుకుని కేసీఆర్, కేటీఆర్‌కు బహుమతిగా ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమం లో ఉద్యమ నాయకుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జేపీసీ వెంకన్న, మేకల రామారావు యాదవ్, సాయి కృష్ణ, హేమంత్, సుమన్, వంగ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సమ్మక్కజాతరలో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న సీతక్క

**- మంత్రి సీతక్క మీ పద్ధతి మార్చుకో**

**- మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్) రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న**


**కూకట్ పల్లి, జనవరి 29 (ప్రజా జ్యోతి) :**మేడారం సమ్మక్కసారలమ్మ జాతరలో మంత్రి సీతక్క తోటి మంత్రులను కించపరిచే విధంగా ఏకపక్ష నిర్ణయాలతో వెళ్తుందని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్) రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న అన్నారు. గురువారం ఉప్పల్ లోని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యాల విజయ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల రవి కుమార్ లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేడి పాపన్న మాట్లాడుతూ మేడారం జాతరకి వరంగల్ నుండి మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల వరకు తోటి మంత్రుల ఫోటోలు లేకుండా మంత్రి సీతక్క తమ ఫ్లెక్సీలు మాత్రమే ఏర్పాటు చేయించుకున్నారు. వారి కుటుంబ సభ్యుల ఫ్లెక్సీలు ఏర్పాటుచేసి, ప్రజాధనం దుర్వినియోగానికి సీతక్క పాల్పడుతోంది. నూట యాభై కోట్ల ప్రజా ధనంతో నిర్వహిస్తున్న గిరిజన జాతరలో మంత్రి




సీతక్క ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు గిరిజన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ల ఫొటోలు లేకుండా తన కుటుంబ సభ్యుల ఫ్లెక్సీలతో వంద కిలోమీటర్ల వరకూ బ్యానర్లు వేశారు. దళిత మంత్రులను అవమానించి దళితుల మనోభావాలు దెబ్బ తీసిన మంత్రి సీతక్క క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రి సీతక్క పద్ధతిని మార్చుకొని అందరినీ కలుపుకొని వెళ్లాలన్నారు.

# ప్రభుత్వ భూమిలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాల అనుమతి వెంటనే రద్దు చేయాలి

**- జనం కోసం అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి**



JANAM KOSAM

To
The District Collector,
Ranga Reddy District.

SUBJECT:
Urgent Legal Request for Immediate Stoppage and Demolition of Illegal Construction on Government Lake Land

**శేరిలింగంపల్లి,జనవరి 29 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హఫీజ్ పేట్, సర్వే నెంబర్ 150 లో బైనెంబర్ తో అనుమతి తీసుకొని సర్వే నెంబర్ 151 ప్రభుత్వ భూమిలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణ అనుమతిని వెంటనే రద్దు చేయాలని జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి ఈరోజు జోనల్ కమీషనర్ శేరిలింగంపల్లి, డిప్యూటీ కమీషనర్ సర్కిల్ 48, మియాపూర్, సర్కిల్ 48 ఏసీపీ లకు ఫిర్యాదు చేయడం జరిగింది. అదేవిధంగా అక్రమ మార్గాన కబ్జా చేస్తున్న హఫీజ్ పేట్, సర్వే నెంబర్ 151 రేగుల కుంట ప్రభుత్వ భూమిని కాపాడి, అక్రమ నిర్మాణాలను తొలగించాలని తహసీల్దార్, శేరిలింగంపల్లి గారి కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఆర్డీవో స్పందన :వెంటనే యుద్ధప్రాతిపదికన న్యాయస్థానంలో కౌంటర్ అఫిడవిట్ ఫైల్ చేసి, విలువైన హఫీజ్ పేట్, సర్వే నెంబర్ 151 రేగులకుంట ప్రభుత్వ భూమిని కాపాడే అన్ని చర్యలు తీసుకోవాలని శేరిలింగంపల్లి తహసీల్దార్ ను ఆదేశించామని రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్ రెడ్డి జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డికి ఫోన్ ద్వారా తెలియజేశారు. ఆర్డీవో స్పందించిన తీరుకు జనం కోసం హర్షం వ్యక్తం చేసింది.

**జనం కోసం ఆరోపణ...**

పై అక్రమ నిర్మాణం, ప్రభుత్వ భూమి కబ్జాలో గతంలో మియాపూర్ లో పనిచేసిన ఒక సిఐ హస్తం ఉందని సైబరాబాద్ కమీషనర్ వెంటనే సమగ్ర దర్యాప్తు జరిపి నివేదిక తెప్పించుకుని, చర్యలు తీసుకోవాలని జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి డిమాండ్ చేశారు.

# ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్





**శేరిలింగంపల్లి,జనవరి 29 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మసీద్‌బండ గవర్నమెంట్ పాఠశాలలో నిర్వహించిన ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తల్లి తండ్రుల తరువాత గురువు స్థానం అత్యంత గొప్పదని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. ఐఏఎస్, లాయర్, రాజకీయ నాయకులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా ఎదగడానికి తొలి మెట్టు గురువే అని పేర్కొన్నారు. దూస ఉమాదేవి మేడం వంటి ఆదర్శ ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ చేసి పాఠశాలను విడిచిపెట్టడం విద్యార్థులకు తీరని లోటని తెలిపారు. ఇక్కడ చదువుతున్న విద్యార్థులందరూ తమ పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాములు గౌడ్, డివిజన్ సెక్రటరీ ఎండి. అజామ్, ఐఎన్టీయూసీ డివిజన్ ప్రెసిడెంట్ కోడిచర్ల మహేందర్ (టింకు), ఇమ్రాన్, రిషి రాయ్, లావణ్ కుమార్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## చీకటి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు మంత్రి కొండ సురేఖని ఆహ్వానించిన

**- పులిమామిడి ఆలయ నిర్వాహకులు గ్రామ పెద్దలు**

**- అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు**

**మహేశ్వరం,జనవరి 29, (ప్రజా జ్యోతి)** శ్రీ చీకటి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రం పులిమామిడి గ్రామంలో పురాతన ఆలయం శ్రీ శ్రీ చీకటి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ని శ్రీ చీకటి వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్వాహకులు గ్రామ పెద్దలు వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు గ్రామ పెద్దలు అన్ని పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా దేగల సతీష్ బాబు పుట్టినరోజు వేడుకలు



**కుత్బుల్లాపూర్ జనవరి 29 (ప్రజా జ్యోతి)** సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, ఉషోదయ కాలనీ ప్రెసిడెంట్, ఐఎన్టీయూసీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, తెలంగాణ కేబుల్ & ఇంటర్నెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దేగల సతీష్ బాబు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి హాజరై సతీష్ బాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కాలనీ వాసులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సం దర్భంగా దేగల సతీష్ బాబు మాట్లాడుతూ తన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్ శేషగిరిరావు, భరత్ సింహారెడ్డి, ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## చీపునుంతలలో విద్యుత్ సమస్యకు పరిష్కారం

**- గ్రామంలో ఇక 24గంటల విద్యుత్ సదుపాయం**

**- ఆనందం వ్యక్తం చేసిన,సర్పంచ్, గ్రామస్థులు**

**తలకొండపల్లి జనవరి29 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామంలో సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ ఆశన్న అధ్వర్యంలో గతంలో ఉన్న విద్యుత్ సమస్యలకు గురువారం చెక్ పెట్టారు. చీపునుంతల గ్రామంలో ప్రతి ఇంటికి 24 గంటల కరెంటు అందించుటకు చీపునుంతల గ్రామ కమాన్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు గతంలో ఏర్పాటు చేసిన స్తంభాలకు గురువారం త్రీ లైన్ తో కూడిన వైర్లను ఏర్పాటు చేయడం జరిగిందని సర్పంచ్ తెలిపారు. చీపునుంతల గ్రామ ప్రజానీకానికి 24 గంటల కరెంటు సౌకర్యం కల్పించుటకు సహకరించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి గ్రామస్తుల తరపున గ్రామ సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ ఆశన్న కృతజ్ఞతలు తెలియజేస్తూ గ్రామంలో ఇకముందు కరెంటు కోతలు ఉండవని నిరంతరం కరెంటు ఉంటుందని వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సర్పంచ్ కి అభినందనలు తెలియజేశారు.

# ఇబ్రహీంపల్లి వార్డులో కాంగ్రెస్ ప్రచార జోరు

**- ఇంటింటి ప్రచారంతో 'చెయ్యి' గుర్తుకు ఓటు కోరుతున్న మధుసూదన్ రెడ్డి**



**చేవెళ్ల, జనవరి 28(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపల్లి 11 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పైండ్ల మధుసూదన్ రెడ్డి గ్రామ పెద్దలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను నేరుగా కలుసుకొని మద్దతు కోరుతున్నారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందితే వార్డు సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. తాగునీటి సరఫరా మెరుగుదల, రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం, పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రచార కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగన్ గౌడ్, సుదర్శన్ రెడ్డి, ఎర్రవల్లి నరసింహులు, ఎండి మహమూద్, చాన్ పాషా, యూనుస్, రవీందర్, దర్శన్, ఎర్రవల్లి రమేష్, కరుణాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్‌లో కొత్త నర్సరీ ప్రారంభం

### - కొత్త నర్సరీని ప్రారంభించిన సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్



**తలకొండపల్లి జనవరి29 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో గురువారం కొత్త నర్సరీ ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్,ఉపసర్పంచ్ సప్పిడి ఆంజనేయులు,వార్డు సభ్యులు దోరుబాయి లాలమ్మ జంగయ్యలతో పాటు గ్రామ కార్యదర్శి రమేష్ నాయక్,ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహులు హాజరై ప్రారంబించారు.

## దర్గ వందన నరేందర్ యాదవ్ నామినేషన్ దాఖలు

### చిలుకూరు 1వ వార్డు బీజేపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి



**మొయినాబాద్ జనవరి 29 ( ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చిలుకూరు 1వ వార్డు బీజేపీ అభ్యర్థిగా దర్గా వందన నరేందర్ యాదవ్ గురువారం అధికారికంగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో రాజకీయ వాతావరణం ఉత్సాహంగా మారింది. పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై నరేందర్ యాదవ్‌కు సంఘీభావం తెలిపారు.నామినేషన్ కార్యక్రమానికి ముందు గ్రామంలోని ఆలయాలను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ర్యాలీగా నామినేషన్ కేంద్రానికి చేరుకున్న నరేందర్ యాదవ్ బీజేపీ జెండాలతో, నినాదాలతో నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిలుకూరు గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. మౌలిక సదుపాయాల కల్పన, రహదారుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే తన అజెండా అని తెలిపారు.గ్రామ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటికి తక్షణ పరిష్కారం చూపుతానని ఆయన హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడికి చేరవేయడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. బీజేపీ విధానాలు గ్రామాభివృద్ధికి అనుకూలమని, అందుకే ప్రజలు తనకు మద్దతుగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, సీనియర్ కార్యకర్తలు పాల్గొని ప్రసంగించారు. చిలుకూరు 1వ వార్డులో బీజేపీ అభ్యర్థి దర్గా వందన నరేందర్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించి గ్రామాభివృద్ధికి బాట వేయాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## నామినేషన్ కేంద్రంను పరిశీలించిన మేడ్చల్ ఏసీపీ



**శామీర్ పేట్, జనవరి 29,(ప్రజాజ్యోతి)** మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ల సందర్భం గా అలియాబాద్ మున్సిపా లిటీలోనీ నామినేషన్ కేంద్రంను మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ..నామినేషన్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు సమగ్రంగా ఉన్నట్లు, ఏవైనా అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఏసీపీ తెలిపారు. కేంద్రాల వద్ద ఉన్న పోలీసులు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా 100 మీటర్ల పరిధి నియమాలను పాటించాలని, అనుమతి లేకుండా ఎవరిని అనుమతించరాదని సూచించారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి నీ ఖచ్చితంగా పాటించాలని స్పష్టంగా హెచ్చరించారు. ఏసీపీ వెంట జినోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ సీఐ గురువయ్య గౌడ్,సిబ్బంది ఉన్నారు.

## క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం



### - గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి
### - క్రీడలను ప్రోత్సహించేందుకు 50 వేల నగదు, 50 వేల విలువగల స్పోర్ట్స్ మెటీరియల్ అందజేత



**శేరిలింగంపల్లి, జనవరి 29 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గోపనపల్లి లో గల మంజీర డైమండ్ హైట్స్ గేట్ కమ్యూనిటీలో నిర్వహించిన మంజీర ప్రీమియర్ లీగ్ కార్యక్రమానికి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై లీగ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొంది స్తాయని, ఒత్తిడిని తగ్గించి ఆరోగ్యకరమైన జీవనశైలికి దోహదపడతాయని తెలిపారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువత క్రీడల ద్వారా క్రమశిక్షణ, జట్టు భావం, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవచ్చన్నారు. ఇలాంటి క్రీడా కార్యక్రమాలు సమాజంలో స్నేహభావం, ఐక్యతను పెంచడంతో పాటు యువతను చెడు అలవాట్ల నుండి దూరంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.ప్రతి కమ్యూనిటీలో ఇలాంటి క్రీడా వేదికలు ఏర్పాటుచేసి, క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. మంజీర డైమండ్ హైట్స్ కమ్యూనిటీ వాసులు ఇలాంటి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి క్రీడా కార్యక్రమాలకు తన పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.క్రీడలను ప్రోత్సహించేందుకు తన వంతుగా 50 వేల నగదు, 50 వేల విలువగల స్పోర్ట్స్ మెటీరియల్ అందజేసారు. ఈ పోటీలో సీనియర్ సిటిజన్స్ జట్లు కూడా పాల్గొనడం విశేషమన్నారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్,రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్,మంజీర డైమండ్ హైట్స్ గేటెడ్ కమ్యూనిటీ అధ్యక్షులు ప్రసాద్,ఉపాధ్యక్షులు అనుషుమన్ మిశ్రా,సెక్రెటరీ శ్యామ్ ప్రధాన్, ట్రెజరర్ శ్రీనివాస్ రావు,ఎంసీ మెంబర్స్ అంకుర్, జ్ఞానేశ్వర్,సోమేశ్ మిశ్రా,మంజీరా డైమండ్ హైట్స్ అధ్యక్షులు పి ఆర్ రావు,ఉపాధ్యక్షులు సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి సుందర చరి, జాయింట్ సెక్రెటరీ సుమంత్,సీనియర్ నాయకులు,మురుగ,విష్ణు,శివ,సాయి,మధు, సాయి,వంశీ,పిల్లలు,పెద్దలు,సీనియర్ సిటిజన్స్, గేటెడ్ కమ్యూనిటీ వాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు మేలు జరిగేలా రైతులకు అండగా ఉంటాం

### - ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి
### - ఎమ్మెల్యేను కలిసిన ఫార్మా భూ బాధిత రైతులు
### అనుకూలంగా ఉన్న కోర్టు ఆర్డర్లను అమలు చేయాలి



**యాచారం, జనవరి 29 (ప్రజాజ్యోతి):** ఫార్మా రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉండేలా భరోసానిచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు కానమోని గణేష్ ఆధ్వర్యంలో నాలుగు గ్రామాల రైతులు భూ సమస్యల పై గురువారం తొర్రూరు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిశారు. హైకోర్టు ఆర్డర్ రైతులకు అనుకూలంగా ఉన్నాయని ఈ క్రమంలో అనుకూలంగా ఉన్న ఆర్డర్లు అమలు చేయాలని రైతులంతా ఎమ్మెల్యేకు దృష్టికి తీసుకెళ్లారు. నిషేధిత జాబితాలో ఉన్న 2500 ఎకరాల భూములను ఆన్లైన్లో నమోదు చేసి భూములకు రైతు భరోసా, రైతు బీమా రైతు సంక్షేమ పథకాలన్నీ అమలు చేయాలని కోర్టు ఆర్డర్ ఉన్నప్పటికీ ఆ భూములకు సంక్షేమ పథకాలు వర్తించడం లేదన్నారు. రైతులకు సంక్షేమ పథకాలు వర్తింపజేసేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రాణాంతకమైన కాలుష్యకారక ఫార్మసిటీతో ఇప్పటికే ముప్పు వాటిల్లేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఫార్మాసిటీ రద్దు చేయడం జరిగిందని అన్నారు. రేవంత్ రెడ్డి సీఎం కాకపోతే ఫార్మాసిటీ కొనసాగుతుండెనని చెప్పారు. రైతులకు మేలు జరిగేలా రైతులకు అండగా ఉండేలా రైతుల పక్షాన నిలబడతామని ఫార్మసిటీకి బదులు ఫ్యూచర్ సిటీ ఏర్పాటు చేస్తున్నారని ఫ్యూచర్ సిటీతో మరింత అభివృద్ధి జరగనున్నట్లు చెప్పారు. మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో పది రోజులు గడువు ఇవ్వాలని తన సమక్షంలో రైతులందరినీ నేరుగా కలెక్టర్ వద్దకు పిలిపించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ కవుల సరస్వతి పలువురు రైతులు ఉన్నారు.

# రెండో రోజు నామినేషన్ల జోరు

**- మొత్తం 52 నామినేషన్లు దాఖలు**
**- కాంగ్రెస్ 17, బీఆర్ఎస్ 18, బీజేపీ 13 సీపీఐ 2, ఇండిపెండెంట్లు 2**







**చేవెళ్ల, జనవరి 29(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రెండో రోజు నామినేషన్ల ప్రక్రియ జోరుగా సాగింది. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు భారీగా నామినేషన్లు దాఖలు చేయడంతో ఎన్నికల వాతావరణం ఉత్కంఠభరితంగా మారింది. ఈ రెండో రోజు గురువారం మొత్తం 52 నామినేషన్లు స్వీకరించినట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటేశం తెలిపారు. వీటిలో కాంగ్రెస్ పార్టీ నుంచి 17, బీఆర్ఎస్ నుంచి 18, బీజేపీ నుంచి 13 నామినేషన్లు దాఖలయ్యాయని వెల్లడించారు. అలాగే సీపీఐ నుంచి 2, ఇండిపెండెంట్ అభ్యర్థుల నుంచి 2 నామినేషన్లు వచ్చాయని పేర్కొన్నారు. రేపు చివరి రోజు నామినేషన్ల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

**నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్**

గురువారం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో చేవెళ్లలో నామినేషన్ కేంద్రాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ పర్యవేక్షించారు. స్థానిక మున్సిపల్ కమిషనర్ వెంకటేశంతో కలిసి స్వయంగా నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించి, హెల్ప్ డెస్క్, కంట్రోల్ రూమ్ ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం నామినేషన్ల స్వీకరణ జరుగుతుందా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి నామినేషన్ పత్రాన్ని నిశితంగా పరిశీలించాలని సిబ్బందికి సూచించారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చేసిన పటిష్ట పోలీసు బందోబస్తును సమీక్షించారు. నామినేషన్ ప్రక్రియ మొత్తం జాగ్రత్తగా చేయాలని, ఎక్కడా జాప్యం జరగకుండా పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

# సీఎంఆర్ఎఫ్ ద్వారా పేదలకు ఆర్థిక బరోస



**తలకొండపల్లి జనవరి29 (ప్రజాజ్యోతి):** సీఎంఆర్ఎఫ్ పేదలకు వరంగా మారిందని వెంకటాపూర్ మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన మారేమోని రాజు అనారోగ్య కారణంగా ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధి కోసం వెంకటాపూర్ మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గురువారం లబ్ధిదారురుని రూ. 20వేల రూపాయలు సీఎంఆర్ఎఫ్ నుండి చెక్కు మంజూరు చేయబడింది. మంజూరు చేయబడిన చెక్కును గురువారం మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్ చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారునికి గ్రామ కాంగ్రెస్ నాయకుల సమక్షంలో మారేమోని రాజుకు సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వార్డు సభ్యులు పబ్బతి వెంకటయ్య,అయిల్ శ్రీకాంత్ గౌడ్,బురేమోని వెంకటయ్య,మాజీ వార్డు సభ్యులు సోప్పరి శ్రీనివాసులు,మార్ల శ్రీనివాసులు,మార్ల తిరుపతయ్య,శ్రీను,స్వామి,గోపాల్ కాంగ్రెస్ నాయకులు సత్తయ్య,ఆంజనేయులు,లాల్ కుమార్ యాదవ్,శ్రీశైలం యాదవ్,శ్రీను,బాలస్వామి,శ్రీకాంత్,ఢిల్లీ కాజా తదితరులున్నారు.

# అట్టహాసంగా సీఎం కప్ మండల స్థాయి క్రీడలు ప్రారంభం

**- క్రీడల్ని ప్రారంభించిన సర్పంచ్ మస్కు అనిత శరణం**
**- క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించేవి క్రీడలు**
**- ఎంఈఓ పాండురంగారెడ్డి**
**- క్రీడాకారుల కోలాహనం నడుమ మండల స్థాయి క్రీడలు**



**యాచారం, జనవరి 29 (ప్రజాజ్యోతి):** క్రీడాకారుల కోలాహలం నడుమ యాచారం జడ్పీ హైస్కూల్లో సీఎం కప్ -- 2025 మండల స్థాయి క్రీడా పోటీలను సర్పంచ్ మస్కు అనిత శరణం అట్టహాసంగా ప్రారంభించారు. మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు, వివిధ గ్రామాల క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వాలీ బాల్ క్రీడలో ఉత్సాహంగా తమ ప్రతిభను ప్రదర్శించారు. సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంతో క్రీడల్ని నిర్వహి స్తుందన్నారు. అనంతరం ఎంఈఓ పాండురంగారెడ్డి మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయని తెలిపారు. చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని సూచించారు. సీఎం కప్--2025 కార్యక్రమం విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తిని పెంచడంలో ఎంతో ఉపయోగపడుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై ప్రియాంక, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయులు మల్లేష్, యాదమ్మ , శ్రీనివాస్, మల్లయ్యా, భాస్కర్ , ఆంజనేయులు, ప్రశాంతి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు గ్రామ యువకులు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ అధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు



**తలకొండపల్లి జనవరి29 (ప్రజాజ్యోతి):** లయన్స్ క్లబ్ ఆఫ్ అమనగల్ ఆధ్వర్యంలో తలకొండపల్లి మండలంలోని చంద్రధన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆప్తమాలజిస్ట్ లయన్ చంద్రశేఖర్ సహకారంతో 80 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు గురువారం నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షలలో కంటి చూపు సమస్యలు ఉన్న 15 మంది విద్యార్థులను గుర్తించడం జరిగింది. ఈ 12 మంది విద్యార్థులకు వచ్చే వారం కళ్లద్దాల పంపిణీ ఉంటుందని లయన్స్ క్లబ్ ఆఫ్ అమనగల్ అధ్యక్షులు లయన్ గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి ఎంఈఓ చంప్లా నాయక్,గ్రామ సర్పంచ్ సొల్లు రంగమ్మ,ఉప సర్పంచ్ రవీందర్ రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభ రాణి, లయన్స్ క్లబ్ అమనగల్ సెక్రటరీ లయన్ గంప శ్రీనివాస్,కోశాధికారి లయన్ శ్రీనివాసరెడ్డి,లయన్ సభ్యులు లయన్ మోహన్ రెడ్డి,లయన్ పాండు రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ అరవింద్ కుమార్,వార్డు సభ్యులు బాలరాజు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వోకు సన్మానం చేస్తున్న దళిత సంఘాల నాయకులు



**(షాబాద్, జనవరి 29 ప్రజా ప్రతిభ న్యూస్** షాబాద్ మండల ఎంఆర్ఓకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవ పురస్కారం లభించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా మండలంలోని వివిధ రాజకీయ నాయకులు, కుల సంఘాలు నేతలు, ఇతర ప్రజానీకం సైతం అభినందనలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం నరేడ్ల గూడ గ్రామానికి చెందిన ఏం ఆర్ పి ఎస్ మాజీ మండల అధ్యక్షుడు ముక్కు విశ్వనాథం ఎంఆర్ఓ కు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగయ్య,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా శౌచాలయాల నిర్మాణానికి శంకుస్థాపన

**- ప్రజల సౌకర్యార్థమే శౌచాలయాల నిర్మాణం**



**యాచారం, జనవరి 29 (ప్రజాజ్యోతి):** మండల పరిషత్ కార్యాలయం, మండల రెవెన్యూ కార్యాలయ ఆవరణలో రూ. 3 లక్షల నిధులతో పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణానికి సర్పంచ్ మస్కు అనిత శరణం, తహసిల్దార్ అయ్యప్ప, సూపరింటెండెంట్ శైలజ శంకుస్థాపన చేశారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేయడం హర్షనీయమని సర్పంచ్ చెప్పారు. నిత్యం కార్యాలయాలకు ఎందరో పనుల నిమిత్తమై వస్తుంటారని ప్రజల సౌకర్యార్థమే పబ్లిక్ టాయిలెట్లను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు అయ్యప్ప చెప్పారు. గతంలో శౌచాలయాలు లేక పనుల నిమిత్తం వచ్చే ఎందరో ఇబ్బందులు పడేవారని వీటి నిర్మాణంతో ఇబ్బందులు తొలిగిపోనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏపీఓ లింగయ్య, ఏఈ వంశీ, వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

# నామినేషన్ దాఖలు

## - అజీజ్‌నగర్ బీజేపీ 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి అంతంగారి నర్సింగ్‌రావు



**మొయినాబాద్ జనవరి 29 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అజీజ్ నగర్ 6వ వార్డు బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థిగా అంతంగారి నర్సింగ్ రావు శుక్రవారం అధికారికంగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా అజీజ్ నగర్‌లో రాజకీయ వాతావరణం ఉత్సాహంగా మారింది. పెద్ద సంఖ్యలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నామినేషన్ కార్యక్రమానికి హాజరై అభ్యర్థికి మద్దతు తెలిపారు. నామినేషన్ దాఖలుకు ముందు నర్సింగ్ రావు గ్రామంలోని ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ జెండాలతో, నినాదాలతో ర్యాలీగా నామినేషన్ కేంద్రానికి చేరుకున్నారు. బీజేపీ శ్రేణులు క్రమశిక్షణతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అంతంగారి నర్సింగ్ రావు మాట్లాడుతూ, అజీజ్ నగర్ గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. “ప్రజలు నన్ను ఓటేసి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తాను” అని ఆయన తెలిపారు. వార్డులోని మౌలిక సదుపాయాల మెరుగుదల, రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ సమస్యల పరిష్కారం, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, మహిళల సంక్షేమం, వృద్ధుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా పనిచేస్తానని, పాలనలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల, జిల్లా నాయకులు ప్రసంగిస్తూ, అంతంగారి నర్సింగ్ రావు సేవాభావం కలిగిన నాయకుడని పేర్కొన్నారు. ఆయన గెలుపుతో 6వ వార్డు మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నామినేషన్ కార్యక్రమం ఉత్సాహంగా సాగగా, గ్రామ ప్రజల్లో ఆసక్తి పెరిగినట్లు కనిపించింది.

# మాకు దారి ఇప్పించండి సార్!

## - ఎమ్మార్వో, సీఐలకు దళితుల ఫిర్యాదు
## - మీ పూర్వీకుల్లా బ్రతకండి' అంటూ అవమానం
## - బీసీలు చెప్పినట్టు ఎస్సీలు వినాలంటూ హుకూం
## - నాగర్‌గూడలో రగులుతున్న కుల వివక్ష



**చేవెళ్ల, జనవరి 29 (ప్రజా జ్యోతి):** ఎస్సీ, ఎస్టీ చట్టాలు ఎన్ని తీసుకొచ్చినా... దళితులపై కుల వివక్ష మాత్రం సమాజంలో ఇంకా రగులుతూనే ఉందని రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలోని నాగర్ గూడ గ్రామంలో చోటుచేసుకున్న ఘటనలు స్పష్టం చేస్తున్నాయి. “అందరం అన్నదమ్ములమే... రక్తం ఒకటే” అంటూ చెప్పే మాటలు కేవలం ఉపన్యాసాలకే పరిమితమని, ఆచరణలో మాత్రం దళితులపై వివక్ష కొనసాగుతోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో బోనాల పండుగ సందర్భంగా దళితులు అమ్మవారికి బోనాలు అర్పించేందుకు ప్రయత్నించగా, బీసీ వర్గాలకు చెందిన కొందరు “మీ బోనాలు మా బోనాలతో కలవకూడదు... మీరు వేరు, మేము వేరు” అంటూ అడ్డుకున్నారని దళిత యువకులు ఆరోపిస్తున్నారు. “మీ పూర్వీకులు ఎలా బ్రతికేవారో అలాగే బ్రతకండి” అంటూ కుల అహంకారాన్ని ప్రదర్శిస్తూ, గుడిలోకి వెళ్లనివ్వకుండా గొడవకు దిగినట్టు తెలిపారు.

**అసలు కథ ఇదే**

ప్రతి ఏడాది బోనాల పండుగను గ్రామస్తులంతా కలిసి నిర్వహించాలనుకున్నా, దళితులను వేరుగా చూడాలన్న ఆలోచనతో బీసీలు వివక్ష చూపుతున్నారని బాధితులు చెబుతున్నారు. “మీ కల్పన మీది... మా దేవతల భక్తి మాది” అంటూ ప్రత్యేకంగా దారి వేసుకుని బోనాలు అర్పించాలనుకున్నా, ఆ మార్గాన్ని కూడా అడ్డుకుంటున్నారని ఆరోపించారు.

**మాకు దారి కావాలి**

బోనాలు చేసి అమ్మవారికి అర్పించుకునేందుకు, ఎవరి దారిలో వారు వెళ్లకుండా ప్రత్యేకంగా అనుకూలమైన కొత్త దారి ఏర్పాటు చేయాలని నాగర్‌గూడ గ్రామ దళిత యువకులు షాబాద్ ఎమ్మార్వో, షాబాద్ సీఐలకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కుల వివక్షకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

# నానో డిఏపి పై అవగాహన కార్యక్రమం




**వికారాబాద్ ప్రతినిధి జనవరి 29( ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లాలో కొరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వ్యవసాయ శాఖతో కలిసి నానో డీఏపీపై శిక్షణ తో పాటు అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో కొరమండల్ డీజీఎం కె. వెంకటేశ్వర్లు నానో ఎరువుల ముఖ్యాంశాలు, వ్యవసాయ రంగం లో వాటి భవిష్యత్ ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. హైదరాబాద్ జోన్ మేనేజర్ ప్రియతమ్ భారత ప్రభుత్వం అందిస్తున్న ఎరువుల సబ్సిడీలు, ప్రస్తుత ఎరువుల పరిస్థితి, నానో సాంకేతికత అవసరంపై విస్తృతంగా వివరించారు. నానో బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్ స్వరూప్ గ్రోమోర్ నానో డీఏపీ సాంకేతిక వివరాలు, నిర్వహించిన ట్రయల్స్ తో పాటు రైతులలో అవగాహన కోసం చేపట్టిన కార్యక్రమాలపై సమాచారం అందించారు. అలాగే నానో డీఏపీ బాటిలింగ్ ప్రక్రియపై వీడియోలు ప్రదర్శించారు. ఏజీఎం అగ్రోనమిస్ట్ పి. ప్రసాద్ నానో ఎరువుల మోతాదు, అనుకూలత అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి రాజరత్నం కొరమండల్ సంస్థ ప్రయత్నాలను అభినందిస్తూ, ఎరువుల వినియోగ సామర్థ్యం పెంచేందుకు, మట్టి ఆరోగ్య పరిరక్షణకు నానో ఎరువుల స్వీకరణ అవసరమని తెలిపారు. రైతులలో అవగాహన పెంచేందుకు వ్యవసాయ శాఖ సిబ్బంది చురుకుగా పనిచేయాలని సూచించారు. రంగారెడ్డి జిల్లా ఎంఓ బి. శ్రీకాంత్ వికారాబాద్ జిల్లాలో నానో ఎరువుల లభ్యతపై వివరించారు. సమావేశం అనంతరం వ్యవసాయ శాఖ అధికారులతో ఒకరి తో ఒకరు చర్చ నిర్వహించి, నానో ఎరువులకు సంబంధించిన సందేహాలకు స్పష్టతనిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖకు చెందిన సుమారు 120 మంది సిబ్బంది పాల్గొన్నారు.




## ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ 20వ వార్షికోత్సవంలో ముద్దం కుటుంబం ప్రత్యేక పూజలు





**బోయిన్‌పల్లి, జనవరి 29 (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి 119వ డివిజన్ పరిధిలోని వెస్లీ టీచర్స్ కాలనీలో ఉన్న ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో 20వ వార్షికోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఓల్డ్ బోయిన్‌పల్లి 119 డివిజన్ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, ఆయన తనయుడు యువ నాయకుడు ముద్దం మల్లికార్జున్ యాదవ్ స్వామి వారి వార్షికోత్సవ కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మల్లేష్ యాదవ్, బుర్రి యాదగిరి, శేఖర్ యాదవ్, చందు యాదవ్ తదితరులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక హారతులు సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి ఆశీస్సులు పొందారు.

## యెన్కెపల్లి గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థుల నామినేషన్ దాఖలు

### -గ్రామ దేవతలకు ప్రత్యేక పూజల అనంతరం 600 మందితో బ్యాండ్ చప్పులతో ర్యాలీ



**మొయినాబాద్: జనవరి 29 (ప్రజా జ్యోతి)** యెన్కెపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బ్యాండ్ చప్పులతో సుమారు 600 మంది గ్రామస్తులతో భారీ ర్యాలీ నిర్వహించి నామినేషన్ కేంద్రానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంతో గ్రామం మొత్తం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. బీఆర్ఎస్ పార్టీ తరఫున 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా ముదిగొండ సురేష్ యాదవ్, 11వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా అమ్డాపుర్ సునీల్ అధికారికంగా నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. పార్టీ జెండాలు, నినాదాలతో సాగిన ర్యాలీ గ్రామ ప్రజల్లో రాజకీయ ఉత్సాహాన్ని మరింత పెంచింది. ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ యెన్కెపల్లి గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ సమస్యల పరిష్కారం, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి, కుమ్మరి రాము, యెన్కెపల్లి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల శ్రీనివాస్, విగ్నేష్, కుమ్మరి శ్రీనివాస్, బత్తుల రాజేష్ గౌడ్, రవి ముదిరాజ్, న్యాలటి విగ్నేష్, దప్పు కరంచంద్, మహేష్ (చిన్న) తదితరులు పాల్గొని అభ్యర్థులకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. నామినేషన్ కార్యక్రమం ప్రశాంతంగా ముగియగా, ఈ ఘన కార్యక్రమంతో యెన్కెపల్లి గ్రామంలో ఎన్నికల హడావిడి మరింత పెరిగింది,



# భారత్-ఈయూ ఎఫ్‌టీఏను ప్రశంసించిన అంతర్జాతీయ మీడియా, ప్రపంచ దేశాల నాయకులు




భారత్-ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ప్రపంచవ్యాప్తంగా బలమైన, సానుకూల స్పందనలను పొందింది. అంతర్జాతీయ మీడియా, విదేశీ నేతలు, ప్రపంచ వ్యాపార ప్రముఖులు, విధాన నిపుణులు ఈ ఎఫ్?టీఏను ప్రశంసించారు. ఆర్థికంగా, భౌగోళిక రాజకీయంగా వ్యూహాత్మకమైన ఈ చారిత్రాత్మక ఒప్పందం సరైన సమయంలో కుదిరిందన్న అభిప్రాయం వ్యక్తంమవుతోంది. అంతర్జాతీయ మీడియాభారత్-ఈయూ ఎఫ్‌టీఏ పరిధిని, ఆశయాన్ని, వ్యూహాత్మక సమయాన్ని ప్రముఖ అంతర్జాతీయ మీడియా సంస్థలు ప్రముఖంగా ప్రస్తావించాయి.'వాణిజ్య ఒప్పందాలన్నింటి తలమానికమైన ఈయూతో జరిగిన వాణిజ్యం ఒప్పందంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీనే అసలైన విజేత' అంటూ జేమ్స్ క్రిస్ప్ రాసిన కథనం ద్వారా 'ది టెలిగ్రాఫ్' పత్రిక ఈ ఒప్పందాన్ని అత్యంత గొప్పదిగా అభివర్ణించింది. నిజమైన వ్యూహాత్మక విజేతగా భారత్ అవతరించిందని వాదించింది. భారత్?కు ఐరోపా సమాఖ్య చేసే ఎగుమతుల్లో 96.6 శాతంపై సుంకాలను ఈ ఒప్పందం తొలగిస్తుందని లేదా తగ్గిస్తుందని ఆ పత్రిక పేర్కొంది. అదే సమయంలో రాబోయే ఏడేళ్లలో భారతీయ వస్తువులపై 99.5 శాతం మేర సుంకాలను ఈయూ తగ్గించనున్నట్లు ప్రస్తావించింది. సుంకాల విషయంలో ఏర్పడిన అంతరాయాలకు మధ్యస్థాయి ఆదాయ దేశాలు ఇచ్చిన ప్రతిస్పందనగా ఈ ఒప్పందాన్ని 'ది వాల్ స్ట్రీట్ జర్నల్' అభివర్ణించింది. అమెరికా వాణిజ్య విధానాల వల్ల తలెత్తిన అనిశ్చితి మధ్య తమ కూటములను భారత్, ఈయూ విస్తరించుకుంటున్న తీరును ఇది ప్రముఖంగా పేర్కొంది. దాదాపు రెండు దశాబ్దాల చర్చల తర్వాత ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక కూటమిని, వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థను ఈ ఒప్పందం ఏకం చేస్తుందని 'ది న్యూయార్క్ టైమ్స్' ప్రధానంగా చెప్పింది. దీనిని చారిత్రాత్మక ఒప్పందంగా 'ది వాషింగ్టన్ పోస్ట్' పేర్కొంది. 'చారిత్రాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంతో అన్ని ఒప్పందాలకే తలమానికం అయిన ఒప్పందాన్ని కుదుర్చుకున్న భారత్- ఈయూ' అనే శీర్షికతో కథనాన్ని ప్రచురించింది. 'అన్ని ఒప్పందాలకు తలమానికం': స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకం చేసిన ఈయూ, భారత్' అని 'ది గార్డియన్' పత్రిక పేర్కొంది. ఇదే విధమైన శీర్షికతో 'అన్ని వాణిజ్య ఒప్పందాలకు తలమానికమైన ఒప్పందాన్ని ప్రకటించిన భారత్, ఈయూ' అని బీబీసీ నివేదించింది.గతంలో కార్లపై 100 శాతం కంటే ఎక్కువ ఉన్న సుంకాలు 10 శాతం కంటే తక్కువకు పడిపోతాయని, వాహన విడిభాగాలపై సుంకాలు పూర్తిగా తొలగిపోనున్నట్లు పేర్కొంటూ సరఫరా వ్యవస్థ అనుసంధానం గురించి 'బ్లూమ్‌బెర్గ్' విశ్లేషించింది. 'ప్రపంచ వాణిజ్యంలో మూడో వంతుకు ప్రాతినిధ్యం వహించే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్న భారత్, ఐరోపా సమాఖ్య' అనే శీర్షికతో 'అసోసియేటెడ్ ప్రెస్' ఈ ఒప్పంద పరిధిని ప్రధానంగా ప్రస్తావించి ంది. 'అన్ని ఒప్పందాలకు తలమానికం': భారత్-ఈయూ వాణిజ్య ఒప్పందం 27 ట్రిలియన్ డాలర్ల మార్కెట్‌ను ఎలా సృష్టిస్తుంది' అని పేర్కొంటూ 'అల్ జజీరా' కూడా ఈ ఒప్పందానికి ఉన్న స్థాయిని పేర్కొంది. ఈ ఒప్పందాన్ని ఒక కీలకఘట్టంగా 'రాయిటర్స్' అభివర్ణించింది. 'మైలురాయి వంటి వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్న భారత్, ఈయూ- చాలా వస్తువులపై సుంకాలు భారీగా తగ్గింపు' అని వ్యాఖ్యానించింది. విదేశీ నాయకుల ఐరోపాకు చెందిన పలువురు సీనియర్ రాజకీయ నాయకులు ఈ ఒప్పందాన్ని బహిరంగంగా స్వాగతించారు. చర్చల ముగింపును ఒక 'అత్యంత సానుకూల సంకేతం'గా జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్ అభివర్ణించారు. వృద్ధి, శ్రేయస్సును పెంచడానికి దీనిని త్వరగా అమలు చేయాలని ఆయన కోరారు. భారత్-ఈయూ ఎఫ్‌టీఏను చారిత్రాత్మకమైనదిగా, ఇరుపక్షాలు కుదుర్చుకున్న అతిపెద్ద వాణిజ్య ఒప్పందంగా ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ అభివర్ణించారు. ఇది ఆర్థిక, రాజకీయ సంబంధాలను గణనీయంగా బలోపేతం చేస్తుందని ఆయన అన్నారు. సహకారానికి సంబంధించిన కొత్త యుగానికి నాంది ఈ ఒప్పందం అన్న స్వీడన్ ప్రధానమంత్రి ఉల్ఫ్ క్రిస్టర్సన్.. వాణిజ్యం - భాగస్వామ్యం ద్వారా శ్రేయస్సు, పోటీతత్వం, భద్రతను ఇది బలపరుస్తుందన్నారు. ఈ ఒప్పందం రెండు బిలియన్ల ప్రజలకు ప్రయోజనం చేకూర్చే స్వేచ్ఛా వాణిజ్య మండలిని ఏర్పాటు చేస్తుందని ఆస్ట్రియా ఛాన్సలర్ క్రిస్టియన్ స్టాకర్ అన్నారు. వేగంగా మారుతున్న ప్రపంచ క్రమంలో ఐరోపా దృఢత్వం కోసం ఇది ఒక ప్రధాన అడుగు అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ఒప్పందానికి పూర్తి మద్దతు తెలిపిన డెన్మార్క్ విదేశాంగ మంత్రి లార్స్ లక్కే రాస్ముస్సేన్.. భౌగోళిక రాజకీయ పరిస్థితుల పరంగా ఇది అత్యంత కీలకమైనదని అన్నారు. రెండు బిలియన్ల ప్రజల ఉమ్మడి మార్కెట్‌లో మొదటగా ప్రవేశించే వారికి లభించే ప్రయోజనాన్ని ఆయన ప్రధానంగా చెప్పారు. భారత్-ఈయూ ఒప్పందాన్ని ఒక ప్రధాన రాజకీయ ముందడుగుగా పేర్కొన్న ఫ్రాన్స్ విదేశీ వాణిజ్య, ఆర్థిక శాఖ సహాయ మంత్రి నికోలస్ ఫోరిసియర్.. 'ఇది ఇతర ఒప్పందాల వంటిది కాదు' అని వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందం భాగస్వామ్యాలను వైవిధ్యపరచుకోవాల్సిన, స్వయంప్రతిపత్తిని పెంచుకోవాల్సిన ఈయూ అవసరాన్ని స్పష్టంగా తెలియజేస్తోందని ఐరోపా పార్లమెంట్ సభ్యుడు సాండ్రో గోజి అన్నారు. భారత్‌ను ఒక ప్రధాన ప్రపంచ శక్తిగా పేర్కొన్న ఆయన.. భౌగోళిక రాజకీయ పరిస్థితులు, దౌత్యపరమైన కోణం నుంచి ఈ ఒప్పందం భారతీయులకూ, యూరోపియన్లకూ గొప్ప అవకాశాలను అందిస్తుందని అభిప్రాయపడ్డారు. వ్యాపార దిగ్గజాలు, విధాన నిపుణులుభారతదేశ ంలో కార్యకలా పాలు నిర్వహిస్తున్న ఐరోపా, ప్రపంచ దేశాలకు చెందిన వ్యాపార నాయకులు ఈ ఒప్పందాన్ని ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఒక గొప్ప ముందడుగుగా అభివర్ణిస్తూ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. 20 ఏళ్ల చర్చల తర్వాత ఈ ఎఫ్‌టీఏ కుదరటాన్ని ఒక 'గొప్ప క్షణం'గా ఎయిర్‌బస్ ఇండియా- దక్షిణాసియా ప్రెసిడెంట్- మేనేజింగ్ డైరెక్టర్, ఫెడరేషన్ ఆఫ్ యూరోపియన్ బిజినెస్ ఇన్ ఇండియా ప్రెసిడెంట్ జుర్గెన్ వెస్టర్‌మీర్ పేర్కొన్నారు. ఇది ఇరుపక్షాలకు అవకాశాలను వేగవంతం చేసే శక్తిగా పనిచేస్తుందని ఆయన అన్నారు. దీనినొక 'అద్భుతమైన రోజు'గా ఎయిర్‌బస్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు వౌటర్ వాన్ వెర్ష్ అభివర్ణించారు. 'భారత్‌లో తయారీ', సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, రక్షణ, అంతరిక్షం, అత్యాధునిక తయారీ రంగాల పట్ల ఎయిర్‌బస్ దీర్ఘకాలిక నిబద్ధతను ఆయన పునరుద్ఘాటించారు. ఈ ఒప్పందం రెండు బిలియన్ల ప్రజలను, ప్రపంచ జీడీపీలో దాదాపు నాలుగో వంతును ఏకం చేస్తుందని ఇండో-జర్మన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ డైరెక్టర్ జనరల్ జాన్ నోయెథర్ అన్నారు. ' స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలన్నింటికీ తలమానికం' అని ఆయన పేర్కొన్నారు. ఫ్రాంక్ ష్లోడర్ (హేఫెలే దక్షిణాసియా కార్యనిర్వాహక అధ్యక్షులు), థామస్ వోల్టర్ (క్రోన్స్ మెషినరీ ఇండియా కార్యనిర్వాహక అధ్యక్షులు), లార్స్ ఎరిక్ జోహన్సన్ (ఆక్సియా జీఎంబీహెచ్ కార్యనిర్వాహక ఉపాధ్యక్షులు), జాన్-ఓలోఫ్ జాక్ (స్వీడిష్ ఎంటర్‌ప్రైజ్ కాన్ఫెడరేషన్ సీఈఓ), ఫ్రెడరిక్ పెర్సన్ (బిజినెస్ యూరప్ అధ్యక్షులు) వంటి ఇతర సీనియర్ వ్యాపార ప్రతినిధులు.. ఈ ఒప్పందాన్ని నియమ ఆధారిత వాణిజ్యం, సరఫరా వ్యవస్థ దృఢత్వం, ఎస్ఎంఈ వృద్ధి, దీర్ఘకాలిక పోటీతత్వానికి బలమైన సంకేతంగా పేర్కొన్నారు. ఈ ఒప్పందాన్ని అంతర్గతంగా పటిష్ఠమైనదిగా, వ్యూహాత్మకంగా సరైన సమయంలో కుదిరినదిగా ప్రపంచ విధాన నిపుణులు, వ్యాఖ్యాతలు అభివర్ణించారు. ఈ ఒప్పందం ప్రపంచ జనాభాలో నాలుగో వంతును, ప్రపంచ వాణిజ్యంలో భారీ వాటాను.... దగ్గరకు తెస్తుందని సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్ (సీఎస్ఐసీ) సీనియర్ సలహాదారులు రిచర్డ్ రోసో వ్యాఖ్యానించారు. దీనిలో సానుకూల దృక్పథంతో పాటు ఆలోచన కూడా బలంగా ఉందని ఆయన అన్నారు. ఇటీవల భారత్ కుదుర్చుకున్న ఎఫ్‌టీఏలు.. లోతైన, ప్రతిష్ఠాత్మకమైన వాణిజ్య హామీల వైపు స్పష్టమైన మార్పును తెలియజేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. భారత్-ఈయూ ఎఫ్‌టీఏను 'సరైన సమయంలో కుదిరిన సరైన ఒప్పందం' అని అట్లాంటిక్ కౌన్సిల్ సీనియర్ ఫెలో మైఖేల్ కుగెల్మాన్ అన్నారు. ఇది కేవలం అమెరికా సుంకాల నుంచి రక్షణ పొందడమే కాకుండా వేగంగా అభివృద్ధి చెందుతున్న వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని సుస్థిరం చేస్తుందని ఆయన ప్రముఖంగా చెప్పారు.

## రాష్ట్ర ఉపాధ్యాయ పండిత్ పరిషత్ క్యాలెండర్ ఆవిష్కరణ



**బషీరాబాద్ జనవరి 29 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలో గురువారము రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఆర్ యు పిపి బషీరాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణం లో 2026 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ ఆర్ యు పి పి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి హనుమంతు సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో చేయడం జరిగింది. ఈ సందర్భంలో ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ మాట్లాడుతూ భాషా ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించటంలో ఆర్ యు పి పి ముందుంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో గొట్టిగఖుర్దు పాఠశాల జిహెచ్ఎం పార్వతీదేవి మైల్వార్ పాఠశాల జిహెచ్ఎం వెంకటయ్య బషీరాబాద్ పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు నాగరాజు ఆర్ యు పి పి మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఆర్ యు పి పి ప్రాథమిక సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## కొడంగల్ మున్సిపాలిటీలో నామినేషన్ల హోరు

**- జనవరి 29 నాటికి -- 12వార్డుల్లో 20 నామినేషన్ల**

**- ఒక్కరోజే 20 నామినేషన్లు నమోదు**




**కొడంగల్ జనవరి 29 ప్రజా జ్యోతి న్యూస్:** కొడంగల్ మున్సిపాలిటీలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ప్రక్రియ ఉత్సాహంగా కొనసాగుతోంది. నామినేషన్ల స్వీకరణకు నిర్ణయించిన జనవరి 28 నుంచి 30 వరకు గడువులో భాగంగా, జనవరి 29 నాటికి మొత్తం 20 నామినేషన్లు దాఖలైనట్లు మున్సిపల్ అధికారులు వెల్లడించారు. కొడంగల్ మున్సిపాలిటీలో మొత్తం 12 వార్డులు ఉండగా, ఈ వార్డుల్లో వివిధ రాజకీయ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. జనవరి 29 ఒక్కరోజే 20 నామినేషన్లు నమోదు కావడం విశేషం. దీనిలో పార్టీల వారిగా బీజేపీ 2, కాంగ్రెస్ 4, బిఆర్ఎస్ 9 ఏఐఎంఐఎం 2 స్వతంత్ర అభ్యర్థులుగా 3, నామినేషన్లు వేశారు. దీంతో ఎన్నికల పోటీ తీవ్రంగా ఉండనుందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. పార్టీల పరంగా చూస్తే బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, ఏఐఎంఐఎం తదితర గుర్తింపు పొందిన పార్టీలతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన గుర్తింపు పొందిన పార్టీలు, నమోదు అయిన పార్టీల అభ్యర్థులు కూడా బరిలోకి దిగే అవకాశం వున్నట్లు తెలుస్తుంది. అదేవిధంగా గణనీయ సంఖ్యలో స్వతంత్ర అభ్యర్థులు కూడా నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ ప్రక్రియ శాంతియుతంగా కొనసాగుతోందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదని మున్సిపల్ కమిషనర్, జిల్లా ఎన్నికల సహాయ అధికారి తెలిపారు. చివరి తేదీ వరకు నామినేషన్ల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. మొత్తానికి కొడంగల్ మున్సిపాలిటీ ఎన్నికలు రాజకీయంగా ఆసక్తికరంగా మారనున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## బిఆర్ఎస్ కౌన్సిలర్ గా విజయం సాధిస్తా

**-7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఇర్షాద్**

**తాండూరు జనవరి 29 ప్రజా జ్యోతి :-** తాండూరు పురపాలక సంఘం 7వ వార్డు కౌన్సిలర్‌గా విజయం సాధించి మున్సిపాలిటీలో అడుగు పెడతానని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఇర్షద్ ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో ఉంటూ ఓ కార్యకర్తగా వార్డు ప్రజల కోసం ఎంతో సేవ చేశానని చెప్పారు. ప్రజలందరూ కూడా నా వెంటే ఉన్నారని ఈ ఎన్నికలలో ఘనవిజయం సాధించడం ఖాయమని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఆశీస్సులతో ముందుకు వెళ్తారని చెప్పారు. 7వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేసేందుకు తన నామినేషన్ సమర్పించానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు తదితరున్నారు.



# మున్సిపల్ పీఠం మాదే

### -9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ దీప నర్సిములు



**తాండూరు జనవరి 29 ప్రజా జ్యోతి :-** ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో ఘన విజయం సాధించి బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేస్తామని తాండూరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి శ్రీశైల్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకుడు విఠల్ రెడ్డి చెప్పారు. గురువారం రోజు తాండూరు పట్టణం 9వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మాజీ వైస్ చైర్మన్ పట్లోళ్ళ దీప నర్సింలు నామినేషన్ పత్రాన్ని సమర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పోటీ చేయడం కోసం అభ్యర్థులు కూడ ముందుకు రావడం లేదని విమర్శించారు. అదేవిధంగా తాండూరు మున్సిపల్ పరిధిలోని 36 వార్డులలో అత్యధిక స్థానాలు గెలుపొంది మున్సిపల్ పీఠాన్ని సొంతం



చేసుకుంటామని చెప్పారు. అనంతరం దీప నర్సింలు మాట్లాడుతూ ప్రజలకు సన్నిహితంగా ఉండి సేవలు అందించాం తన వెంటే ప్రజలు ఉన్నారని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా 9వ వార్డులో ఘనవిజయం సాధించి మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి గిఫ్ట్ గా అందజేస్తామన్నారు. తాండూర్ పురపాలక సంఘం పరిధిలోని 36 వార్డులలో అత్యధిక స్థానాలు మావే మేమే విజయం సాధిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమములో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజు గౌడ్, శ్రీనివాస్ చారి,వెంకట్ రెడ్డి, మల్లేశం, తదితరులున్నారు.

# పరిగి మున్సిపాలిటీలో నామినేషన్ల హోరు

### జనవరి 29 నాటికి -
### - 18 వార్డుల్లో 41 నామినేషన్లు నమోదు
### ఒక్కరోజే 38 నామినేషన్లు నమోదు
### తీవ్రంగా మారనున్న రాజకీయ పార్టీల మధ్య ఎన్నికల పోటీ

**పరిగి, జనవరి 29 (ప్రజాజ్యోతి):**పరిగి మున్సిపాలిటీలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ప్రక్రియ ఉత్సాహంగా కొనసాగుతోంది. నామినేషన్ల స్వీకరణకు నిర్ణయించిన జనవరి 28 నుంచి 30 వరకు గడువులో భాగంగా, జనవరి 29 నాటికి మొత్తం 41 నామినేషన్లు దాఖలైనట్లు మున్సిపల్ అధికారులు వెల్లడించారు. పరిగి మున్సిపాలిటీలో మొత్తం 18 వార్డులు ఉండగా, ఈ వార్డుల్లో వివిధ రాజకీయ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. జనవరి 29 ఒక్కరోజే 38 నామినేషన్లు నమోదు కావడం విశేషం. దీనిలో పార్టీల వారిగా బీజేపీ 8, కాంగ్రెస్ 13, బిఆర్ఎస్ 18, స్వతంత్ర అభ్యర్థులుగా 4 నామినేషన్లు వేశారు. దీంతో ఎన్నికల పోటీ తీవ్రంగా ఉండనుందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. పార్టీల పరంగా చూస్తే బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, ఏఐఎంఐఎం తదితర గుర్తింపు పొందిన పార్టీలతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన గుర్తింపు పొందిన పార్టీలు, నమోదు అయిన పార్టీల అభ్యర్థులు కూడా బరిలోకి దిగే అవకాశం వున్నట్లు తెలుస్తుంది. అదేవిధంగా గణనీయ సంఖ్యలో స్వతంత్ర అభ్యర్థులు కూడా నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ ప్రక్రియ శాంతియుతంగా కొనసాగుతోందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదని మున్సిపల్




కమిషనర్, జిల్లా ఎన్నికల సహాయ అధికారి తెలిపారు. చివరి తేదీ వరకు నామినేషన్ల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. మొత్తానికి పరిగి మున్సిపాలిటీ ఎన్నికలు రాజకీయంగా ఆసక్తికరంగా మారనున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# పంట పొలాల్లో గ్రామ పాలన అధికారి.

### - బోర్లు.బావిలా వివరాలు సేకరణ.
### - ఎంఐ సెన్సస్ సర్వే యఫ్ లో వివరాల నమోదు.
### - సర్వేలో దూసుకుపోతున్న గ్రామ పాలన అధికారి సయ్యద్ సమీర్



**ధారూర్ జనవరి 29(ప్రజా జ్యోతి)** పంట పొలాల్లో ఉన్న బోర్లు బావిలు ఎంతమంది రైతుల వద్ద ఉన్నాయి ఎన్ని ఫీట్ల లోతులో ఉన్నాయి. పనిచేస్తున్నాయా పని చేయడం లేదా యజమాని వివరాలు సర్వే నంబర్ రైతుకు ఎన్ని ఎకరాల పొలం కలదు ఎస్సీ,ఎస్టీ బీసీ అదర్స్.మేల్.ఫిమేల్.ఏ సంవత్సరంలో బోరు వేశారు.అనే వివరాలను నాగసముందర్ గ్రామ పాలన అధికారి సయ్యద్ సమీర్. గురువారం నాడు వివరాలు సేకరించారు. చుట్టూ కొలతలు. ఒక్క బోరుకు మరొక్క బోరుకు మధ్య దూరం ఎంత. బోరు వేయడానికి ఖర్చు ఎంత మోటర్ వెయ్యడానికి ఖర్చు ఎంత రిపేర్ల ఖర్చు. బోరు వేయడానికి డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయి. బ్యాంకు లోన ప్రభుత్వం ద్వారానా సొంత డబ్బుల. వడ్డీ తీసుకొచ్చి బోరు వేశారా. అనే వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం అవి పని చేస్తున్నాయా పని చేయడం లేదా పనిచేయనిచో దానికి గల కారణాలు కరెంటు కొరత. మోటర్ పని చేయకపోవడం. బోరు నీరు తక్కువగా ఉండటం. డబ్బులు లేకపోవడం. సరిగ్గా దృష్టి సారించకపోవడం. ఇంకేమైనా కారణాలు ఉన్నాయా పూర్తిగా పనిచేయనిచో దానికి గల కారణాలు ఉప్పునీరు. నీళ్లు ఎండిపోవడం . రిపేర్ల ప్రభావం. సముద్రపు నీరు. చెరువు నీరు అందకపోవడం. పారిశ్రామిక వ్యర్థా లు. పెద్ద ప్రాజెక్టులు ఇతర వివరాలు. పొలాలకు నీరు ఎలా పారుతుంది పారతో లైన్ వేయడం. ఇష్టం వచ్చినట్లు పారడం అండర్ గ్రౌండ్ పైపులైన్. సర్ఫేస్ పైప్. స్ప్రింకర్. డ్రిప్స్ తదితర వివరాలు. పంపు పేరు. ఎలక్ట్రిక్. హార్స్ పవర్. ఎన్ని రోజులు వాడుతున్నారు. ఖరీఫ్ 90 రోజులు. రబ్బి 110 రోజులు తదితర వివరాలు. పెద్ద ప్రాజెక్టులు ఉన్నాయా భూగర్భ జలాల కోసం మాత్రమే వాడుతున్నారా. ఎన్ని ఎకరాల సాగు నీరు కోసం బోరు వేసినారు. గత ఐదు సంవత్సరాల నుంచి ఎన్ని ఎకరాల పొలానికి నీళ్లు పారుతుంది. 2023-2024. సంవత్సరంలో ఎన్ని ఎకరాలకు నీళ్లు పారింది త్రాగడానికి మాత్రమే వాడుతున్నారా లేక పొలానికి మాత్రమే వాడుతున్నారా ఇంతకుముందు జరిగిన సర్వేలో దీనిని సర్వే చేశారా చేయలేదా ఒక్కొక్క రైతు నుండి ఒకటి నుండి ముపై నాలుగు కాలంలా వివరాలు తెలుసుకొని ఎంఐ సెన్సస్ యాప్ లో వివరాలను గ్రామ పాలన అధికారి నమోదు చేస్తున్నారు. అయన వెంబడి రెవెన్యూ సిబ్బంది కొల్లి మురళి ఉన్నారు

## ఇందూరు మాజీ ఎంపిటిసి ఆత్మహత్యాయత్నం

### -మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలింపు



**పెద్దేముల్ జనవరి 29 ప్రజా జ్యోతి :-** పెద్దేముల్ మండలం ఇందూరు మాజీ ఎంపీటీసీ, బీఆర్ ఎస్ నాయకుడు ప్రవీణ్ పటేల్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళితే పెద్దేముల్ మ ండలం ఇందూరు గ్రామానికి చెందిన ప్రవీణ్ పటేల్ మానసిక ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోవడానికి పురుగుల మందు తాగినట్లు చెప్పారు. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులు తాం దూరు పట్టణంలోని శ్రీ బాలాజీ నర్సింగ్ హోమ్ కు చికిత్స కోసం తరలించగా అక్కడి వైద్యులు ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించిన్నట్లు సమాచారం. విషయం తెలుసుకున్న తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి,పట్లోళ్ల నర్సింలు ప్రవీణ్ పటేల్ ను పరమర్శించి ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లను అరా తీశారు.

## 19వ వార్డు కౌన్సిలర్ గా విజయం సాధిస్తా

### -కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన జంటుపల్లి వెంకటేష్
### -బిజెపి బి ఫారం బిఆర్ఎస్ చేతుల్లో ఉంది!
### -నా నమ్మకాన్ని తిరస్కరించారు.
### -కాంగ్రెస్ అభ్యర్థి జుంటుపల్లి వెంకటేష్




**తాండూరు జనవరి 29 ప్రజా జ్యోతి :-** తాండూర్ పురపాలక సంఘం 19వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గణ విజయం సాధిస్తానని జంటుపల్లి వెంకటేష్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం రోజు కాంగ్రెస్ అభ్యర్థిగా తన నామినేషన్ దాఖలు చేశానని చెప్పారు. ఎంతో నమ్మకంగా బిజెపి పార్టీకి పనిచేశానని అలాంటి పార్టీ ఇప్పుడు బీఆర్ఎస్ చేతుల్లోకి వెళ్లిందని వివరించారు. తనకు బిజెపి అభ్యర్థిగా బరిలో ఉంటా అనే నమ్మకాన్ని బిజెపి నాయకులు దూరం చేశారని విమర్శించారు. పార్టీ అభ్యర్థిగా బి ఫారం కావాలంటే అది బిఆర్ఎస్ చేతుల్లోకి వెళ్లినట్లు గుర్తించడంతోనే ఆ పార్టీని వీడానని చెప్పారు. ప్రస్తుతం నన్ను ఆదుకున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కి రుణపడి ఉంటానని చెప్పారు. 19వ వార్డు ప్రజలు తనను ఆదరిస్తారానే నమ్మకం తనకు ఉందన్నారు.

## దుర్గం చెరువు గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన సూపర్వైజర్ జయశ్రీ.



**మోమిన్ పేట జనవరి 29 ప్రజా జ్యోతి** మోమిన్ పేట మండల పరిధిలోని దుర్గం చెరువు గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని సూపర్వైజర్ జయశ్రీ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిల్లల హాజరు, రికార్డులు, వంటగది పరిశుభ్రతతో పాటు పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని పరిశీలించారు. పిల్లల రేటు ప్రకారం రోజువారీగా పిల్లలు తినే ఆహార పదార్థాల వివరాలను సూపర్వైజర్ పరిశీలించి, రోజువారితో మాట్లాడి వాటిని చదివి చదివించారు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం నాణ్యమైన పోషకాహారం అందించాలని సూచించారు. పిల్లల ఆరోగ్యం అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వయసు విధులు నిర్వహించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు మంగమ్మ, రాములమ్మ, ఆయమ్మలు లక్ష్మీ, అనసూయ. గర్భిణీ స్త్రీలు. చిన్నపిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.